


# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక



## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326



రంగారెడ్డి | సంపుటి : 2 | సంచిక : 156 | పేజీలు : 8 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | సోమవారం 21 అక్టోబర్ 2024 | వెల : 4/-




## 2028లోపు మళ్లీ కర్ణాటకకు ముఖ్యమంత్రిని అవుతా

- కేంద్ర మంత్రి హెచ్‌డీ కుమారస్వామి
- ప్రస్తుతం కర్ణాటకలోని అధికార కాంగ్రెస్ పార్టీలో నెలకొన్న అంతర్గత కలహాలవల్ల ప్రభుత్వం పతనమవుతది
- ప్రజలు కోరుకుంటే తాను ముఖ్యమంత్రిని అవుతా
- వారు తనకు మరో అవకాశం ఇస్తారని నమ్ముతున్నా
- గతంలో కర్ణాటక సీఎంగా తాను చేసిన సేవలను ప్రజలు ఎప్పటికీ మరిచిపోరు

# గొప్ప పనులు చేయాలంటే తెగించాల్సిందే



- మీరెక్కడున్నా హైదరాబాద్‌ను, తెలంగాణను ప్రమోట్ చేయండ
- గచ్చిబౌలి ఐఎస్ బీలో నాయకత్వ సదస్సు
- హాజరైన తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి
- నాయకులకు తెగువ, త్యాగం అనే రెండు లక్షణాలు ఉండాలని వెల్లడి
- జీవితంలో రిస్క్ లేనిదే - మంచి విజయాలు సాధించలేం
- మంచి లీడర్ కావాలంటే ధైర్యం, త్యాగం ఉండాలి
- సిగ్గుపడకుండా ప్రజలతో మమేకమవ్వాలి
- ఐఎస్‌బీలో ఉన్నవారంతా తెలంగాణ, దేశానికి అంబాసిడర్లు

హైదరాబాద్

త్యాగాలు చేయకుండా గొప్ప నాయకులం కాలేమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. మంచి లీడర్ అవ్వాలంటే త్యాగం చేసే గుణం, ధైర్యంతో ముందుకెళ్లే తత్వం ఉండాలని తెలిపారు. హైదరాబాద్ గచ్చిబౌలిలోని ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ నాయకత్వ శిఖరాగ్ర సదస్సు - 2024లో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఐఎస్‌బీలోని విద్యార్థులు నాయకత్వ లక్షణాలు మెరుగుపరుచుకునేందుకు ఏడాదికోసారి ప్రముఖులు, వక్తలతో యాజమాన్యం సమావేశాన్ని ఏర్పాటు చేస్తుంది. ఈ ఏడాది ఐఎస్‌బీ లీడర్ షిప్ సమ్మిట్‌కు ముఖ్య అతిథిగా సీఎం రేవంత్ రెడ్డి హాజరై, విద్యార్థులకు పలు సూచనలు చేశారు. అనంతరం ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్‌లో నిర్వహించిన లీడర్‌షిప్ సమ్మిట్‌లో ఆయన మాట్లాడారు. ప్రజలతో

- మిగతా3లో



## మరోసారి రోడ్డెక్కిన గ్రూప్-1 బాధితులు

- అశోక్‌నగర్‌లో ఉద్రిక్తత..
- ఆందోళన చేసేందుకు రోడ్డుపైకి వచ్చిన విద్యార్థులను పోలీసులు అడ్డుకున్నారు
- మీడియాతో మాట్లాడేందుకు విద్యార్థులు ప్రయత్నించగా.. ప్రెస్‌మీట్‌కు అనుమతి లేదంటూ విద్యార్థులను పోలీసులు అరెస్ట్ చేశారు
- విద్యార్థులపై పోలీసుల జులం నశించాలంటూ గ్రూప్-1 బాధితులు పెద్ద ఎత్తున నినాదాలు
- గ్రూప్-1 మెయిన్స్ పరీక్షల నిర్వహణకు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది
- ఈనెల 21నుంచి 27వ తేదీ వరకూ మెయిన్స్ పరీక్షలు జరగనున్నాయి.

## కాంగ్రెస్ హనీమూన్ పీరియడ్ అయిపోయింది



- చంపుతామన్నా.. కేసులు పెడతామన్న భయపడేదే లేదు
- ఇక పోరాటం చేయాల్సిన సమయం వచ్చింది
- పేదలకు అన్యాయం జరిగితే ఏ పోరాటానికైనా సిద్ధం
- కరోనా సమయంలోనూ కేసీఆర్ రైతు బంధు ఆపలేదు
- మంత్రులు, ఎమ్మెల్యేల జీతాలు ఆపి మరీ రైతులకు రైతు బంధు ఇచ్చిండు
- సీఎం రేవంత్ రెడ్డికి హరీశ్‌రావు కౌంటర్

హైదరాబాద్

ప్రజల తరపున పోరాటం చేస్తామంటే సీఎం రేవంత్ రెడ్డి వ్యక్తిగత విమర్శలు చేస్తున్నారని మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శించారు. తన మీద, కేటీఆర్ మీద బుల్డోజర్లు ఎక్కిస్తానని, చంపేస్తానని బెదిరిస్తున్నారని తెలిపారు. నువ్వు చంపుతామన్నా, కేసులు పెడతామన్న భయపడేది లేదని స్పష్టం చేశారు. పేదలకు అన్యాయం జరిగితే ఏ పోరాటానికైనా సిద్ధమని హెచ్చరించారు. చావడానికైనా సిద్ధమని తెలిపారు. మానకొండూరు నియోజకవర్గ బీఆర్ఎస్ కుటుంబ ఆత్మీయ సమ్మేళనం అలయ్ బలయ్ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సమావేశం చూస్తే 2001 నాటి రోజులు గుర్తు వస్తున్నాయని హరీశ్‌రావు అన్నారు. రసమయి బాలకిషన్ ఉద్యమ సయమంలో ధూంధాం పేరిట ఎంతో జాగృతం చేసిండని

- మిగతా3లో



## 99 మంది అభ్యర్థులతో బీజేపీ జాబితా

- బరిలో పలువురు ప్రముఖులు
- మహారాష్ట్రలో నవంబరు 20న అసెంబ్లీ ఎన్నికలు
- ఈ నెల 22న నోటిఫికేషన్
- తొలి జాబితా ప్రకటించిన బీజేపీ హైకమాండ్
- త్వరలోనే బీజేపీ తన తదుపరి జాబితా విడుదల

# దశ దిశ తిరగబోతుందా?




- వచ్చే సారి సీఎం కేసీఆర్?
- రాసి పెట్టుకోండి,
- 2028లో తెలంగాణ ముఖ్యమంత్రి ఆయనే.. ప్రముఖ జ్యోతిష్యుడు
- త్వరలో శుభ గడియలు ప్రారంభం కానున్నాయట
- కేసీఆర్‌కు ప్రస్తుతం రాహు కాలం కొనసాగుతోందంట
- త్వరలోనే ఆయనకు కాలం కలిసి వస్తుంది..
- పరిస్థితులు కలిసి వచ్చి కేసీఆర్‌కు రాజయోగం కలగనుందని ప్రముఖ జ్యోతిష్యుడు వెల్లడి

హైదరాబాద్

పదేళ్ల అధికారానికి దూరమై, లోక్ సభ ఎన్నికల్లో సున్నా స్థానాలకు పరిమితమై, పార్టీ నుంచి జారిపోతున్న నేతలను కాపాడుకోలేక, పార్టీలో గ్రూపు రాజకీయాలను అదుపు చేయలేక సతమతమవుతోంది ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో 39 స్థానాలు గెలుచుకున్న బీఆర్ఎస్ ఆ తరువాత జరిగిన లోక్ సభ ఎన్నికల్లో ఏ మాత్రం ప్రభావం చూపలేకపోయింది. అసెంబ్లీ ఎన్నికలయ్యాక మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ బాత్‌రూంలో జారి పడటం, ఆయన తుంటి ఎముక విరిగి 3 నెలలకుపైగా విశ్రాంతి

- మిగతా3లో




## పొంచి ఉన్న తుఫాను ముప్పు

- తెలంగాణలో కొనసాగనున్న వానలు..!
- తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు
- ఉత్తర అండమాన్ మీదుగా ఉపరితల ఆవర్తనం
- రాగల 24గంటల్లో తూర్పు మధ్య బంగాళాఖాతాన్ని ఆనుకొని ఉన్న ఉత్తర అండమాన్ ప్రాంతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం

హైదరాబాద్

తెలంగాణలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కొనసాగుతాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఈ క్రమంలో ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. ఉత్తర అండమాన్ మీదుగా ఉపరితల ఆవర్తనం కొనసాగుతుందని.. దాని ప్రభావంతో రాగల 24గంటల్లో తూర్పు మధ్య బంగాళాఖాతాన్ని ఆనుకొని ఉన్న ఉత్తర అండమాన్ ప్రాంతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని తెలిపింది. ఈ నెల 22 నాటికి పశ్చిమ-వాయువ్య

- మిగతా3లో



## పెళ్లికి వెళ్లి వస్తుండగా ఘోర ప్రమాదం..

- పర్ కోచ్ బస్సు, టెంపో ఢీకొన్న ఘటనలో 12 మంది మృతి
- మృతుల్లో ఐదుగురు చిన్నారులు, ముగ్గురు బాలికలు, ఇద్దరు మహిళలు, ఒక పురుషుడు
- ప్రమాదానికి గల కారణాలపై పోలీసుల ఆరా

## మోదీపై కంచి శంకరాచార్య ప్రశంసలు..

## ఎన్డీయేకి కొత్త అర్థం చెప్పిన స్వామీజీ



**వారణాసి:** ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంపై కంచి కామకోటి పీఠం శంకరాచార్యులు శ్రీ శంకర విజయేంద్ర సరస్వతి స్వామి ప్రశంసలు కురిపించారు. భగవంతుని ఆశీస్సుల వల్లే మోదీ వంటి మంచి నేతలు మన ముందుకు వచ్చారని, మోదీ ద్వారా భగవంతుడు ఎన్నో మంచి పనులు చేయిస్తారని కొనియాడారు. వారణాసిలోని ఆర్‌జే శంకర్ కంటి ఆసుపత్రిని ప్రధానమంత్రి ఆదివారంనాడు ప్రారంభించారు. ఈ సందర్భంగా విజయేంద్ర సరస్వతి స్వామీజీ మాట్లాడుతూ, మనదేశం ఎన్నో అడుగులు ముందుకు వేసిందని, ఈ ప్రగతి వెనుక పటిష్టమైన నాయకత్వం ఉందని అన్నారు. భగవంతుని ఆశీస్సులతోనే మోదీ వంటి మంచి నేతలు మనముందుకు వచ్చారని, మోదీ ద్వారా ఎన్నో మంచి పనులు చేయిస్తున్నారని అన్నారు.

**ఎన్డీయే/నరేంద్ర దామోదర్ దాస్ కా అనుశాసన్**

ఎన్డీయే ప్రభుత్వ పాలనను "నరేంద్ర దామోదర్‌దాస్ కా అనుశాసన్"గా విజయేంద్ర సరస్వతి స్వామి అభివర్ణించారు. ఇది..భద్రత, సౌఖ్యం, పౌరుల క్షేమంపై దృష్టిసారించిన మోడల్ గవర్నెన్స్ అని అన్నారు. సామాన్యుడు సహజంగా ఎదుర్కొనే సవాళ్ల గురించి మోదీకి మంచి అవగాహన ఉందని, ఆ సవాళ్లను తొలగించే దిశగా ఆయన పనిచేస్తున్నారని అన్నారు. ఎన్డీయే ప్రభుత్వం ప్రజల పట్ల ఎంతో కనికరంతో పనిచేస్తోందని, ఇందుకు కోవిడ్ సమయంలో ప్రభుత్వం తీసుకున్న చర్యలే ఉదాహరణ అని అన్నారు. దేశంలోనే ఏ ఒక్క పౌరుడిని ఆకలితో నిద్రపోనీయలేదని, ప్రధాన మంత్రి గరీబ్ కల్యాణ్ అన్న యోజన పేరుతో అందరికీ కడుపునింపిందని చెప్పారు. పాలన సాగించడంలో ప్రపంచానికే ఎన్డీయే ప్రభుత్వం 'రోల్ మోడల్'గా నిలిచిందని, సాంస్కృతిక పునరుజ్జీవనంపై ప్రభుత్వం దృష్టి సారించిందని, అందుకు సోమ్‌నాథ్, కేదార్‌నాథ్‌లే ఉదాహరణలని చెప్పారు. కశ్మీర్‌లో ఇటీవల ఎన్నికల నిర్వహించడాన్ని కూడా స్వామీజీ ప్రశంసిస్తూ, ప్రధానమంత్రి మోదీతో తనకు చిరకాల పరిచయం ఉందని గుర్తుచేసుకున్నారు. తొలుత సంస్కృతంలో స్వామి మాట్లాడుతూ, ఈరోజు నేత్ర ఉత్సవ్‌ను చూసే అవకాశం కలిగిందని, సేవకు సంబంధించిన కీలక సందర్భం ఇదని అన్నారు. ఇది కోయంబత్తురులో ప్రారంభమై, ఇప్పుడు 17వ ఆసుపత్రి మొదలైందని, యూపీలో రెండు ఆసుపత్రులు కాన్పూర్, వారణాసిలో ఉన్నాయని చెప్పారు.

## 2028లోపు మళ్లీ కర్ణాటకకు ముఖ్యమంత్రిని అవుతా



భారత మాజీ ప్రధాని దేవెగౌడ కుమారుడు, కేంద్ర మంత్రి హెచ్‌డీ కుమారస్వామి కీలక వ్యాఖ్యలు చేశారు. 2028 లోపు తాను మళ్లీ కర్ణాటక ముఖ్యమంత్రి అవుతానని పేర్కొన్నారు. ప్రస్తుతం కర్ణాటకలోని అధికార కాంగ్రెస్ పార్టీలో నెలకొన్న అంతర్గత కలహాలవల్ల ప్రభుత్వం పతనమవుతదని ఆయన జోస్యం చెప్పారు. ప్రజలు కోరుకుంటే తాను ముఖ్యమంత్రిని అవుతానని, వారు తనకు మరో అవకాశం ఇస్తారని నమ్ముతున్నానని కుమారస్వామి ఆశాభావం వ్యక్తం చేశారు. 2028లోపు ప్రజల మద్దతుతో సీఎంగా బాధ్యతలు చేపట్టి, మరింత అద్భుతంగా పని చేస్తానని పేర్కొన్నారు. గతంలో కర్ణాటక సీఎంగా తాను చేసిన సేవలను ప్రజలు ఎప్పటికీ మరిచిపోరని చెప్పారు. కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎక్కువకాలం కొనసాగదని, ఆ పార్టీ ఎమ్మెల్యేలే సర్కారును పడగొడతారని కుమారస్వామి అన్నారు. రాష్ట్రంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు ప్రభుత్వం నిధులు కేటాయించకపోవడంతో ప్రజలు ఎమ్మెల్యేల పట్ల ఆగ్రహంతో ఉన్నారని చెప్పారు. ప్రభుత్వ నేతల్లో పెరిగిపోతున్న అసంతృప్తి పార్టీకి నష్టం చేస్తుందని, త్వరలోనే ఆ విభేదాలు బయటకు వస్తాయని అన్నారు. అప్పటి వరకు తాను వేచి చూడాల్సిందేనని కుమారస్వామి వ్యాఖ్యానించారు. కాగా 2006 – 2007, 2018 మే నుంచి 2019 జూలై వరకు కుమారస్వామి రెండుసార్లు కర్ణాటక ముఖ్యమంత్రిగా పనిచేశారు. రెండు పర్యాయాలు సంకీర్ణ సర్కారుకు నాయకత్వం వహించారు. ప్రస్తుతం ఆయన కేంద్ర ఉక్కుశాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు.






## 99 మంది అభ్యర్థులతో బీజేపీ జాబితా

**న్యూఢిల్లీ:** మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల తొలి జాబితాను భారతీయ జనతా పార్టీ ఆదివారంనాడు విడుదల చేసింది. 99 మంది అభ్యర్థులతో ఈ జాబితా విడుదలైంది. పలువురు పార్టీ ప్రముఖుల పేర్లు ఇందులో చేటుచేసుకున్నారు. నాగపూర్ సౌత్ వెస్ట్ విధాన్ సభ నియోజకవర్గం నుంచి మాజీ ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ కంప్తీ నియోజకవర్గం నుంచి బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు చంద్రశేఖర్ బావన్కులే, ఘట్కోపార్ వెస్ట్ నుంచి రామ్ కదమ్, చిక్లి నుంచి శ్వేత మహలె పాటిల్, భోకర్ నుంచి శ్రీజయ అశోక్ చవాన్, కాంకావ్లి నుంచి నితీష్ రాణే పోటీ చేయనున్నారు. మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి అశోక్ చవాన్ కుమార్తె అయిన శ్రీజయ అశోక్ చవాన్ గత ఫిబ్రవరిలో కాంగ్రెస్ పార్టీని వీడి బీజేపీలో చేరారు. మహారాష్ట్రలోని అధికార మహాయుతి (బీజేపీ–ఏక్‌నాథ్ షిండే శివసేన, అజిత్ పవార్ ఎన్‌సీపీ) కూటమికి, విపక్ష మహా వికాస్ అఘాడి (శివసేన–యూబీటీ, ఎన్‌సీపీ శరద్ పవార్, కాంగ్రెస్) మధ్య హోరాహోరీగా ఈసారి అసెంబ్లీ ఎన్నికల పోరు ఉంటుందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ఎన్నికల అనంతరం తిరిగి అధికారంలోకి వస్తామని మహాయుతి కూటమి ధీమా వ్యక్తం చేస్తుండగా, లోక్‌సభ ఎన్నికల ఫలితాలు తమకు అనుకూలంగా వచ్చినట్టే అసెంబ్లీ ఎన్నికల్లో ఫలితాలు కూడా తమకే అధికారం కట్టబెడతాయని మహా వికాస్ అఘాడి చెబుతోంది. 288 మంది సభ్యులున్న మహారాష్ట్ర అసెంబ్లీకి నవంబర్ 20న ఒకే విడతలో పోలింగ్ జరుగనుంది. నవంబర్ 23న ఫలితాలు వెలువడతాయి.

## స్మారక కార్యక్రమంలో స్నాక్స్ తిని..

## 200 మందికిపైగా అస్వస్థత




**గౌహతి:** స్మారక కార్యక్రమానికి హాజరైన వారు అక్కడ సర్వ్ చేసిన స్నాక్స్ తిన్నారు. అనంతరం 200 మందికిపైగా అస్వస్థతకు గురయ్యారు. ఫుడ్ పాయిజనింగ్ వల్ల కడుపు నొప్పి, తలనొప్పి, వాంతులు, విరోచనాలు వంటి లక్షణాలతో ఆసుపత్రిపాలయ్యారు. అస్సాంలోని గోల్‌ఘాట్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. సరుపతర్ ప్రాంతం ఉరియమ్‌ఘాట్‌లోని పాస్‌ఘోరియా గ్రామంలో ప్రదీప్ గొగోయ్ తల్లి స్మారక కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా అతిథులకు సాంప్రదాయ 'జల్పాన్', పఫ్డ్ రైస్, క్రీమ్‌తో కూడిన స్నాక్స్ ఇచ్చారు. అది తిన్న సుమారు 200 మందికిపైగా వ్యక్తులు అస్వస్థతకు గురయ్యారు. కడుపు నొప్పి, తలనొప్పి, వాంతులు, విరోచనాలు వంటి లక్షణాలతో ఇబ్బందిపడ్డారు. కాగా, 53 మందిని సరుపత్తర్ పట్టణంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్, ఉరియమ్‌ఘాట్‌లోని పబ్లిక్ హెల్త్ సెంటర్‌కు తరలించారు. పరిస్థితి విషమంగా ఉన్న ఇద్దరిని జోర్హాట్ మెడికల్ కాలేజీ హాస్పిటల్‌లో అడ్మిట్ చేశారు. స్వల్ప లక్షణాలున్న 150 మందికి ప్రాథమిక చికిత్స తర్వాత ఇళ్లకు పంపివేశారు. మరోవైపు ఆ గ్రామాన్ని ఫుడ్ ఇన్‌స్పెక్టర్ సందర్శించి ఫుడ్ పాయిజన్ కారణాలను పరిశీలిస్తారని అధికారులు తెలిపారు. గ్రామంలో వైద్య శిబిరం కూడా ఏర్పాటు చేస్తామని చెప్పారు.








# నేతల మధ్య నలిగిపోతున్న అధికారులు

**మెదక్ :** జాతీయ, ప్రాంతీయ పార్టీల వైరం జోరందుకుంది. కుస్తీలు, కుమ్మలాటలు జోరు నడుస్తోందట. బీఆర్ఎస్ ఎమ్మెల్యే, బీజేపీ ఎంపీ, కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్‌ల మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనే పరిస్థితి నెలకొందట. నేతల మాటెలా ఉన్నా.. వీరు మధ్య తాము నలిగిపోతున్నాని అధికారులు వాపోతున్నారట. దుబ్బాక రాజకీయం రోజురోజుకూ రసవత్తరంగా మారుతోందట. అక్కడ ఏ పార్టీ ప్రోగ్రాం జరిగినా ఏదో గొడవ జరగడం.. తద్వారా వార్తల్లోకి ఎక్కడం పరిపాటిగా మారింది. గొడవలు ఎందుకులే మన పని మనం చేసుకుందాం అనే లీడర్లు కనిపించటం లేదట. నువ్వేంత అంటే నువ్వేంత అనే వారే.. పుష్కలంగా ఉన్నారనే టాక్ నడుస్తోంది. దుబ్బాకలో కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనే పరిస్థితి నెలకొందట. మూడు పార్టీల నేతలకు క్షణం కూడా పడడం లేదని.. దీంతో ఎవరికి వారే ప్రోగ్రామ్స్ డిసైడ్ చేసుకోవటంతో.. ఏదో రకంగా వాగ్వాదం జరుగుతూనే ఉందట. ఎప్పుడు ఏ నేత.. ఎలాంటి కార్యక్రమం పెట్టుకుంటాడో తెలియక అధికారులు విలవిల్లాడుతున్నట్టు టాక్ నడుస్తోంది. నియోజకవర్గ పరిధిలో ఏ పార్టీకి చెందిన ప్రోగ్రామ్.. ఎప్పుడు.. ఎక్కడ జరుగుతుందోనన పోలీసులు వణికిపోతున్నారట. ఎందుకంటే.. ఏ గొడవ జరిగినా.. తమ మెడకే చిక్కుకుంటుందనే భావనలో ఖాకీలు ఉన్నారట. టెన్షన్ పుట్టించే అధికారులే.. టెన్షన్ పడుతున్నారంటే అక్కడ పరిస్థితి ఎలా ఉందో ఊహించుకోవచ్చు. రోజురోజుకీ ఈ గొడవలు పెరుగుతున్నాయే తప్ప. తగ్గటం లేదని పోలీసుల వాపోతున్నారట. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక.. ప్రోటోకాల్ వివాదం తీవ్రస్థాయిలోకి వెళ్లిందనే గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇటీవల ఇన్‌ఛార్జ్ మంత్రి కొండా సురేఖ.. ఓ కార్యక్రమానికి వస్తే కూడా అక్కడ ప్రోటోకాల్ రగడ జరిగిందట. నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ చెరుకు శ్రీనివాసరెడ్డి సభావేదిక పైకి ఎక్కగానే.. బీఆర్ఎస్ నేతలు పెద్ద ఎత్తున్న గొడవకు దిగారట. మరోవైపు.. బీజేపీ నేతలు కూడా పెద్ద ఎత్తున నినాదాలు చేయడంతో మంత్రి సురేఖ.. ప్రోగ్రాం మధ్యలో నుంచే వెళ్లిపోవాల్సిన నెలకొందట. మరోవైపు.. బీఆర్ఎస్ ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, బీజేపీ ఎంపీ రఘునందన్ రావు ఇద్దరికి ఒకరంటే ఒకరికి అసలు పడదట. వీరికి తోడు నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి కూడా వీరితో ఉప్పునిప్పులాగే ఉంటున్నారట. అందుకే ఈ నియోజకవర్గ పరిధిలో.. ఈ మూడు పార్టీల కార్యకర్తలు కూడా వారి వారి నేతల తీరుగానే వ్యవహరిస్తోందనే టాక్ నడుస్తోంది. అందుకే ఇక్కడ ఉన్న మూడు పార్టీల మధ్య ఎప్పుడూ ఏదో గొడవ జరుగుతూనే ఉండటం.. ఖాకీలను కలవరపాటుకు గురి చేస్తోందట. మొన్నటికి మొన్న.. దుబ్బాకలో ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి పర్యటనను అడ్డుకునేందుకు కాంగ్రెస్ నాయకులు అత్యుత్సాహం చూపించారట. దీంతో బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకుల మధ్య వాగ్వాదం నెలకొని.. తీవ్ర ఉద్రిక్తతకు దారి తీసిందని పోలీసులే చెబుతున్నారు. దుబ్బాకలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనేందుకు? ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి వస్తున్న విషయాన్ని తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు.. ఎమ్మెల్యే కాన్వాయ్‌ను అడ్డుకునేందుకు ప్రయత్నించారట. దీంతో బీఆర్ఎస్ నాయకులు కూడా అక్కడకు చేరుకుని. శివాజీ చౌక్ వద్దకు వస్తుండగా కాంగ్రెస్ నాయకులు వ్యతిరేకంగా నినాదాలు చేశారట. ఈ క్రమంలో హస్తం శ్రేణులు కోడిగుడ్లు విసిరేందుకు ప్రయత్నించారట. దీంతో పోలీసుల జోక్యం చేసుకోవటంతో ఇరు పార్టీల నేతలూ అక్కడ నుంచి పంపించేయటంతో వివాదం సద్దుమణిగింది. అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ.. ప్రతిపక్షంలో ఉన్నట్లుగా వ్యవహరించటం హాస్యాస్పదంగా మారిందని ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి ఎద్దేవా చేశారట. ప్రధాన ప్రతిపక్షంలో ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను అధికారంలో ఉన్న కాంగ్రెస్ నాయకులు అడ్డుకోవడం విడ్డూరంగా ఉందంటూనే.. ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు తమవంతుగా పోరాడుతున్నా నని ప్రభాకర్‌రెడ్డి అన్నారట. అంతే కాదు.. ఒక అడుగు ముందుకు వేసి.. తన కార్యక్రమాలను కాంగ్రెస్ నాయకులు అడ్డుకునే ప్రయత్నాలు చేయడం సిగ్గు చేటు అంటూ పెద్ద స్టేట్‌మెంట్ ఇవ్వటంతో వివాదం కాస్తా ముదిరింది. కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరును ప్రజలు గమనిస్తున్నారని.. త్వరలోనే తగిన గుణపాఠం చెబుతారని కూడా ఎమ్మెల్యే వ్యాఖ్యానించటంతో వివాదం మరింత ముదిరిందని సామాన్య ప్రజలతో పాటు ఖాకీలూ చెబుతున్నారట. ఒకప్పుడు దుబ్బాక నియోజకవర్గం అంటే కొద్ది మందికే తెలిసేది. రామలింగారెడ్డి మరణంతో వచ్చిన ఉపఎన్నికలతో దుబ్బాక.. రాష్ట్రవ్యాప్తంగా హాట్ నియోజకవర్గంగా మారిందట. ఉపఎన్నికల సమయంలో మొదలైన అగ్గి.. ఇప్పటి వరకు చల్లారడం లేదట. అప్పుడు బీఆర్ఎస్ వర్సెస్ బీజేపీగా ఉంటే.. ఇప్పుడు బీఆర్ఎస్ వర్సెస్ బీజేపీ అండ్ కాంగ్రెస్ గా మారిందట. నియోజకవర్గంలో తాజా పరిస్థితులపై నేతల మాటెలా ఉన్నా.. తాము నలిగిపోతున్నామని పోలీసులు వాపోతున్నారట.

## పవన్ కల్యాణ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసిన తెలంగాణ జనసేన నేతలు

**సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో జనసేన నేతల మీడియా సమావేశం**

**మీడియాతో మాట్లాడిన నేమూరు శంకర్ గౌడ్, ఆర్.రాజలింగం**

**పవన్ గురించి పలు అంశాల వివరణ**




తెలంగాణ జనసేన నేతలు నేడు హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. జనసేనాని పవన్ కల్యాణ్ కు యావత్ తెలంగాణ ప్రజల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ జనసేన పార్టీ రాష్ట్ర ఇన్చార్జి నేమూరు శంకర్ గౌడ్, గ్రేటర్ హైదరాబాద్ జనసేన పార్టీ అధ్యక్షుడు ఆర్.రాజలింగం మాట్లాడారు. పవన్ కల్యాణ్ ఎప్పుడు మాట్లాడినా తెలంగాణ తనకు పునర్జన్మనిచ్చిందని చెబుతుంటారని గుర్తుచేశారు. ఏ కార్యక్రమం చేపట్టినా కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయం వద్ద పూజలు చేయడం పవన్ కు సెంటిమెంట్ గా మారిందని వివరించారు. ఏపీ ఎన్నికలకు ముందు వారాహి వాహనానికి సైతం కొండగట్టు హనుమాన్ దేవాలయం వద్దనే పూజలు నిర్వహించడం అందుకు నిదర్శనం అని వారు వెల్లడించారు. కొండగట్టు అంజన్న ఆలయం వద్ద భక్తుల వసతి సౌకర్యం కోసం 100 గదుల నిర్మాణం కోసం టీటీడీ నుంచి నిధులు కేటాయించడం పవన్ కృషి వల్లే సాధ్యపడిందని తెలంగాణ జనసేన నేతలు స్పష్టం చేశారు. ఈ మీడియా సమావేశంలో గ్రేటర్ హైదరాబాద్ జనసేన ప్రధాన కార్యదర్శి దామోదర్ రెడ్డి, వీర మహిళా విభాగం చైర్మన్ మండపాక కావ్య, ప్రధాన కార్యదర్శి శిరీష పొన్నూరు, ఉపాధ్యక్షురాలు నిహారిక, ఆర్గనైజింగ్ సెక్రటరీ తాడికొండ లిఖిత తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ హనీమూన్ పీరియడ్ అయిపోయింది

-మొదటిపేజీ తరువాయి

తెలిపారు. మరోసారి రైతులను, ప్రజలను అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ మీద పోరాటానికి మరో ధూంధాం మొదలుపెట్టే రోజులు వచ్చినాయని పేర్కొన్నారు. సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలను తీసుకొచ్చి రేవంత్ రెడ్డి హామీలు ఇప్పించిండని అన్నారు. కాంగ్రెస్ హనీమూన్ పీరియడ్ అయిపోయింది ఇక పోరాటం చేయాల్సిన సమయం వచ్చిందని తెలిపారు.

' కేసీఆర్ బతుకమ్మ పండుగ వేళ చీరెలు ఇచ్చిండు. కేసీఆర్ కిట్లు, న్యూట్రీషన్ కిట్లు ఇచ్చిండు, చెరువుల్లో చేపలు వేసిండు. గొర్రెలు ఇచ్చిండు' అని తెలిపారు. కేసీఆర్ ప్రభుత్వం పోయాక అన్నీ పోయాయని అన్నారు.

పథకాల కాలం పోయి ఫొటోలకు ఫోజులు ఇచ్చే కాలం వచ్చిందన్నారు. ప్రజలను నమ్మించి నట్టేట ముంచారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కరోనా సమయంలోనూ కేసీఆర్ రైతు బంధు ఆపలేదని గుర్తుచేశారు. మంత్రులు, ఎమ్మెల్యేల జీతాలు ఆపి మరీ రైతులకు రైతు బంధు ఇచ్చిండని తెలిపారు. ఇప్పుడు కరోనా లేదు.. కానీ వాళ్లు చెప్పిన 15వేల రైతు భరోసా ఎందుకు పడటం లేదని ప్రశ్నించారు. రైతులను ఘోరంగా మోసం చేశారని.. అందుకే రేవంత్ రెడ్డి మీద అందరం కలిసి పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. మోసం చేసినా కాంగ్రెస్‌ను ఊరుకుందామా.. ఉరికిద్దామా అని అడిగారు. రైతు బంధు కింద కేసీఆర్11 విడతల్లో 72 వేల కోట్ల రూపాయలు ఇచ్చాడని హరీశ్‌రావు తెలిపారు. రైతు వ్యతిరేక రేవంత్ రెడ్డిపై పోరాటానికి రైతులు సంఘటితం కావాలని.. గట్టిగా పోరాడాలన్నారు. లేదంటే యాసంగికి కూడా రైతు భరోసా ఎగ్గొడతాడని హెచ్చరించారు.

**రైతుల పవర్ రేవంత్ రెడ్డికి అర్థం కావాలన్నారు.**

మహిళలకు నెలకు రూ.2500 ఇస్తానని రేవంత్ రెడ్డి చెప్పాడని.. ఇప్పుడు ప్రతి మహిళకు 25 వేలు బాకీ పడ్డాడని హరీశ్‌రావు తెలిపారు. బతుకమ్మ చీరలకు బదులు 500 ఇస్తానని ఎగొట్టాడని, 4 వేల పింఛన్ ఇస్తానని మాట



తప్పాడని విమర్శించారు. పింఛన్ పెంచుతానని చెప్పి రెండు నెలలు ఎగ్గొట్టిండని అన్నారు. పింఛన్లు దగా, రైతులకు బోనస్ దగా, తులం బంగారం దగా, విద్యార్థులకు జాబ్స్ దగా, మహిళలకు రూ.2500 దగా.. అన్ని దగా అని అన్నారు. ఎనుముల రేవంత్ రెడ్డి కాదు.. ఎగవేతల రెడ్డి అని, చీఫ్ మినిస్టర్ కాదు.. చీటింగ్ మ్యాన్ అని ఎద్దేవా చేశారు.

నిరుద్యోగ యువత పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం అరాచకంగా వ్యవహరిస్తుందని హరీశ్‌రావు అన్నారు. బందిపోట్లు, కిరాతకులు, దొంగలనుకొట్టినట్లుగా నిరుద్యోగులను ఇష్టమొచ్చినట్లు కొడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో రాహుల్ గాంధీ సెంట్రల్ లైబ్రరీకి వెళ్లి మరీ విద్యార్థులను బతిమిలాడారని.. ఇప్పుడు ఎక్కడికి పోయాడని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి నీకు దమ్ముంటే సెక్యూరిటీ లేకుండా లైబ్రరీ వెళ్లాలని సవాలు విసిరారు. జీవో 29 రద్దు చేయాలని ఉద్యోగార్థులు అంతలా డిమాండ్ చేస్తుంటే ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. రాజ్యాంగం ప్రకారం రావాల్సిన అవకాశాలను ఎందుకు అడ్డుకుంటున్నారని నిలదీశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ నాయకులకు రాజ్యంగా ఫలాలు దక్కకూడదా అని ప్రశ్నించారు. రాహుల్ గాంధీ చేతిలో రాజ్యాంగం పట్టుకొని తిరుగుతాడు కానీ.. రేవంత్ మాత్రం రాజ్యాంగానికి తూట్లు పొడుస్తున్నడని విమర్శించారు. ఆరు గ్యారంటీల బాధ్యత మాది అని చెప్పిన రాహుల్ గాంధీ, సోనియాగాంధీ ఎక్కడున్నారని ప్రశ్నించారు. అధికారం వచ్చాక వాళ్లు పత్తా లేకుండా పోయారని విమర్శించారు. స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు జరిగిన మానకొండూరులో బీఆర్ఎస్‌దే విజయమని హరీశ్‌రావు ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ వికృత వైఖరి పట్ల గ్రామగ్రామాన చర్చలు పెట్టాలని సూచించారు. ప్రజలు, రైతులు, యువత అందరికీ అర్థమయ్యేలా వివరించాలని అన్నారు. ప్రజల తరఫున పోరాటం చేస్తామంటే వ్యక్తిగతంగా విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. తన మీద, కేటీఆర్ మీద బుల్డోజర్లు ఎక్కిస్తానని అంటున్నాడని.. చంపుతానని బెదిరిస్తున్నాడని సీఎం రేవంత్ రెడ్డిపై మండిపడ్డారు. నువ్వు చంపుతానన్న, కేసులు పెడతానన్న, అరెస్టులు చేస్తామన్నా భయపడేది లేదని స్పష్టం చేశారు. పేదలకు అన్యాయం జరిగితే దేనికైనా సిద్ధమని హెచ్చరించారు. పేదలకు ఇచ్చిన హామీలు అమలు చేసే దాకా వదిలిపెట్టమని స్పష్టం చేశారు. సమైక్య నాయకులు, కర్కశ కాంగ్రెస్‌తో కొట్లాడినమని.. రేవంత్ రెడ్డి ఎంత అని హరీశ్‌రావు అన్నారు. రేవంత్ రెడ్డి ఏనాడూ ఉద్యమం చేయలేదని.. అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటించలేదని విమర్శించారు. లక్కీ లాటరీలో ముఖ్యమంత్రి అయ్యాడని ఎద్దేవా చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలుచేయాలని సూచించారు. ప్రభుత్వ తప్పులను ఎత్తిచూపడమే ప్రతిపక్షం బాధ్యత అని.. ఆ పనే కేసీఆర్, బీఆర్ఎస్ చేస్తుందని తెలిపారు. పోరాడుతాం, ప్రశ్నిస్తామని తెలిపారు. చట్టం ప్రకారం నడుచుకోవాలని పోలీసులకు సూచించారు. రేవంత్ రెడ్డి శాశ్వతం కాదని అన్నారు. అతిగా ప్రవర్తించే పోలీసులు విచారణ ఎదుర్కోవాల్సి ఉంటుందని స్పష్టంచేశారు. తమ పోరాటంలో ధర్మం ఉందని.. కేసీఆర్ పాలన తెచ్చే వరకు అందరం కలిసి పోరాటం చేద్దామని పిలుపునిచ్చారు.

## మరోసారి రోడ్డెక్కిన గ్రూప్-1 బాధితులు..



గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలను రేపటి నుంచి నిర్వహించడాన్ని వ్యతిరేకిస్తూ కొందరు అభ్యర్థులు చేపట్టిన ఆందోళనతో హైదరాబాద్ అశోక్‌నగర్‌లో మరోసారి ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఆందోళన చేసేందుకు రోడ్డుపైకి వచ్చిన విద్యార్థులను పోలీసులు అడ్డుకున్నారు. దీంతో మీడియాతో మాట్లాడేందుకు విద్యార్థులు ప్రయత్నించగా.. ప్రెస్‌మీట్‌కు అనుమతి లేదంటూ విద్యార్థులను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ సమయంలో పోలీసులకు, విద్యార్థులకు మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. శాంతియుతంగా నిరసన చేసేందుకు వచ్చిన విద్యార్థులపై పోలీసుల జులం నశించాలంటూ గ్రూప్-1 బాధితులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. గత కొద్దిరోజులుగా గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలను వాయిదా వేయాలంటూ కొందరు అభ్యర్థులు ఆందోళన చేస్తున్నారు. శనివారం కేంద్రహోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ బాధితులతో కలిసి ఆందోళన చేయడం సంచలనం రేపింది. తాజాగా విద్యార్థులు ఇవాళ నిరసన తెలిపేందుకు రాగా పోలీసులు అడ్డుకున్నారు. మరోవైపు రేపటి నుంచి పరీక్ష నిర్వహణకు ప్రభుత్వం సిద్ధపడింది. దీనికి సంబంధించిన ఏర్పాట్లు శరవేగంగా జరుగుతున్నాయి. ఇప్పటికే శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా పూర్తి భద్రతా చర్యలు తీసుకుంటున్నట్లు పోలీసులు తెలిపారు.

**ఏర్పాట్లు పూర్తి..**

గ్రూప్-1 మెయిన్స్ పరీక్షల నిర్వహణకు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. ఈనెల 21నుంచి 27వ తేదీ వరకూ మెయిన్స్ పరీక్షలు జరగనున్నాయి. ఈ పరీక్షలను గ్రూప్-1 ప్రిలిమ్స్‌లో అర్హత సాధించిన 31,382 మంది అభ్యర్థులు రాయనున్నారు. ఇప్పటికే 90శాతం మంది అభ్యర్థులు తుది పరీక్షల కోసం హాల్ టికెట్లు డౌన్ లోడ్ చేసుకున్నారు. మొత్తం 563 పోస్టులకు గానూ 31,382మంది అభ్యర్థులు పోటీ పడనున్నారు. తమ అధికారిక వెబ్‌సైట్ %ట్ట్రజూం://ఒఒఒ.ంజూంఎ.స్త్రశీజ.ఱఅ%/ నుంచి హాల్‌టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవాలని టీఎస్?పీఎస్సీ అభ్యర్థులకు సూచించింది. పరీక్షల నిర్వహణపై ఇప్పటికే కొన్ని మార్గదర్శకాలు సైతం జారీ చేసింది. రోజుకో హాల్ టికెట్‌తో అభ్యర్థులు రావొద్దని చెప్పింది. తొలి రోజు పరీక్ష కేంద్రానికి తీసుకెళ్లిన హాల్ టికెట్‌నే మిగిలిన రోజులూ తమ వెంట తీసుకురావాలని స్పష్టం చేసింది. అయితే హాల్ టికెట్లను ఇప్పటికీ 10శాతం మంది డౌన్ లోడ్ చేసుకోలేదు. వీరంతా నిరసనల్లో పాల్గొంటున్నారు. పరీక్షలను రీషెడ్యూల్ చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికే రెండుసార్లు గ్రూప్ - 1 పరీక్షలు రద్దు కాగా.. మూడోసారీ అదే పరిస్థితి ఎదురవుతుందనే ఆందోళనలో 90శాతం మంది అభ్యర్థులు ఉన్నట్లు తెలుస్తోంది.

**పటిష్ఠ బందోబస్తు**

గ్రూప్-1 మెయిన్స్ పరీక్షకు పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేశామని డీజీపీ జితేందర్ తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద తనిఖీలకు ప్రత్యేక బృందాలు మోహరిస్తున్నట్లు వెల్లడించారు. ఎవరైనా శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## గొప్ప పనులు చేయాలంటే తెగించాల్సిందే

-మొదటిపేజీ తరువాయి

మమేకం అవ్వగలిగితే ఏదైనా సాధించవచ్చని చెప్పుకొచ్చారు. జీవితంలో రిస్క్ లేకుండా గొప్ప విజయాలు సాధించలేమని అన్నారు. మహాత్మాగాంధీ, జవహర్‌లాల్ నెహ్రూ, ఇందిరాగాంధీ, మన్మోహన్ సింగ్, పీవీ నరసింహారావు సహా ఎంతో మంది నాయకులు మనందరికీ ఆదర్శమని పేర్కొన్నారు. తాను నాయకత్వ లక్షణాలను వారి నుంచే నేర్చుకున్నానని గుర్తు చేశారు. ఐఎస్ బీ ఈ ఏడాది 'నవ్య భారతదేశంలో నాయకత్వం' అనే అంశాన్ని ఎంపిక చేసుకోవడం అభినందనీయం అని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. "నా ఉద్దేశం ప్రకారం... నాయకులకు రెండు ప్రధాన లక్షణాలు ఉండాలి. అవి తెగువ, త్యాగం. గొప్ప గొప్ప కార్యాలు సాధించాలంటే తెగించి నిర్ణయాలు తీసుకోవాలి. ఐఎస్ బీ విద్యార్థులు అసాధారణ ప్రతిభాపాటవాలు ప్రదర్శిస్తున్నారు. ఈ సందర్భంగా ఐఎస్ బీ విద్యార్థులకు నేనిచ్చే పిలుపు ఏంటంటే... ప్రపంచంలో మీరెక్కడ ఉన్నా హైదరాబాద్ ను, తెలంగాణను ముందుకు తీసుకెళ్లేలా వ్యవహరించండి" అంటూ రేవంత్ రెడ్డి ట్వీట్ చేశారు. కాగా, ఐఎస్ బీ సదస్సు సందర్భంగా రేవంత్ రెడ్డి ఈ ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థ ప్రాంగణంలో ఓ మొక్కను నాటారు. నాయకులు డబ్బు, వ్యక్తిగత జీవితం, సమయం ఇలా చాలానే త్యాగాలు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. మంచి లీడర్ కావాలంటే ధైర్యం, త్యాగం ఉండాలని విద్యార్థులకు సూచించారు. సిగ్గుపడకుండా ప్రజలతో మమేకమవ్వాలన్నారు. ఐఎస్‌బీలో ఉన్నవారంతా తెలంగాణ, దేశానికి అంబాసిడర్లు అని చెప్పారు. హైదరాబాద్ నగరాన్ని 600 మిలియన్ సిటీగా మార్చేందుకు మీ అందరి సహకారం కావాలని కోరారు. తెలంగాణను ఇతర రాష్ట్రాలతో పోల్చనన్నారు.

**కేవలం ఆ నగరాలతోనే పోటీ :** కేవలం న్యూయార్క్, పారిస్, లండన్‌తో పోల్చాలనుకుంటానని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మీరంతా తెలంగాణలో 2, 3 ఏళ్లు పని చేయాలని సూచించారు. తమ ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీల తరహాలో మంచి జీతాలు ఇవ్వలేకపోవచ్చు కానీ, మంచి సవాళ్లు, జీవితానికి సరిపడా నాలెడ్జ్‌ను మాత్రం అందిస్తుందని చెప్పారు.

**ఒలింపిక్స్‌లో పతకాలే లక్ష్యం :** ఒలింపిక్స్‌లో భారత్ దురదృష్టవశాత్తు స్వర్ణ పతకాలు గెలవలేకపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడు ఒలింపిక్స్?లో అత్యధిక పతకాలు గెలవడమే లక్ష్యంగా పని చేస్తున్నామని స్పష్టం చేశారు. వ్యాపారాల్లో రాణిస్తున్న వారు ప్రజలకు సేవ చేసేందుకు ముందుకు రావాలని సీఎం రేవంత్? రెడ్డి ఐఎస్‌బీ లీడర్ షిప్ సమ్మిట్‌లో పిలుపునిచ్చారు.

## దశ దిశ తిరగబోతుందా?

-మొదటిపేజీ తరువాయి

తీసుకోవడంతో బీఆర్ఎస్ శ్రేణులు ఒక్కసారిగా నిరాశ నిస్పృహల్లో కూరుకుపోయారు. 39 మంది ఎమ్మెల్యేలలో దాదాపు 10 మంది అధికార కాంగ్రెస్‌లోకి జంప్ కావడంతో శ్రేణులు మరింతగా డీలా పడ్డారు. సంవత్సర కాలంగా బీఆర్ఎస్ రాజకీయంగా, న్యాయపరంగా అనేక సమస్యలను ఎదుర్కొంటోంది. జీవితంలో కష్ట సుఖాలు రావడం సాధారణమే. అయితే ఇన్నాళ్లు రాజకీయంగా కష్టాలు ఎదుర్కొంటున్న కల్వకుంట్ల చంద్రశేఖర రావుకు రానున్న రోజుల్లో మహర్దశ పట్టనుందని ప్రముఖ జ్యోతిష్యుడు ప్రశాంత్ కిని జాతకం చెప్పారు. ఆయనకు త్వరలో శుభ గడియలు ప్రారంభం కానున్నాయని అన్నారు. కేసీఆర్‌కు ప్రస్తుతం రాహు కాలం కొనసాగుతోందని.. త్వరలోనే ఆయనకు కాలం కలిసి వస్తుందని పేర్కొన్నారు. పరిస్థితులు కలిసి వచ్చి కేసీఆర్‌కు రాజయోగం కలగనుందని విశ్లేషించారు. ఈ మేరకు ఆయన్ ఎక్స్‌లో ఓ పోస్ట్ చేశారు. సోషల్ మీడియాలో ఆయన చెప్పే జోతిష్యాలు ప్రాచుర్యం పొందాయి. ప్రశాంత్‌కు.. ఎక్స్‌లో 52 వేల మంది ఫాలోవర్లు ఉన్నారు. కేసీఆర్ ప్రస్తుత పరిస్థితి ఎలా ఉంది భవిష్యత్‌లో ఎలా ఉండబోతున్నదనే విషయాలను తన ఎక్స్ అకౌంట్లో పోస్ట్ చేశారు.


**పోస్ట్‌లో ఏముందంటే..**

"రాహు అంతరదశ ప్రారంభమైన సమయంలో కేసీఆర్ సీఎం పదవిని కోల్పోయారు. ఆయన జాతకం ప్రకారం.. రాహు నుంచి కుజుడు 12వ స్థానంలో ఉన్నాడు. 2024 సెప్టెంబర్ నుంచి గురు దశ ప్రారంభమైంది. అక్టోబర్ 2026లో రాజకీయంగా ఫెయిల్ అవుతారు. అయితే 2027 జనవరిలో ఆయన రాజకీయ భవిష్యత్ అనూహ్య మలుపులు తిరుగుతుంది. 2027 జనవరి నుంచి 2029 మే వరకు రాష్ట్ర రాజకీయాల్లో మరోసారి కేసీఆర్ తన మార్క్‌ను ప్రదర్శిస్తారు. 2029లో అత్యంత శుభయోగం ఆయనకు పట్టబోతోంది. మరోసారి సీఎంగా కంబ్యాక్ ఇస్తారు ' అని ఆ పోస్ట్‌లో రాసుకొచ్చారు.

**గతంలో..**

ప్రశాంత్ కిని డిసెంబరు 14, 2023లో ఎక్స్‌లో ఓ పోస్ట్ పెట్టారు. బంగ్లాదేశ్‌లో రాజకీయ సంక్షోభం తలెత్తి ప్రధాని హసినా పదవీచ్యుతురాలు అవుతారని అందులో పేర్కొన్నారు. ఆమెను హత్య చేసే అవకాశం కూడా ఉందని చెప్పారు. 'షేక్ హసీనా 2024 మే నుంచి ఆగస్టు వరకూ అప్రమత్తంగా ఉండాలి. దేశంలో జులై, ఆగస్టులో సంక్షోభం తలెత్తే అవకాశం ఉంది. ఆమెపై హత్యాయత్నం కూడా జరగవచ్చు' అని పోస్ట్‌లో పేర్కొన్నారు. ఆయన అంచనాలకు తగినట్లే ఆగస్టు నెలలో బంగ్లాలో రాజకీయ సంక్షోభం చోటుచేసుకుని.. షేక్ హసీనా పదవి నుంచి దిగిపోయారు. ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని భారత్‌ను ఆశ్రయించారు. ఇదే కాకుండా ఈ ఏడాది వయనాడ్‌లో కొండ చరియలు విరిగిపడిన ఘటనను ప్రశాంత్ కిని ముందే అంచనా వేశారు. 'జులై మొదటి వారంలో రికార్డుస్థాయిలో కురిసే అత్యంత భారీ వర్షాలకు దేశ పశ్చిమ తీరంలోని ప్రాంతాలు తీవ్రంగా ప్రభావితమవుతాయి. దక్షిణాదిలోని పలు కొండ ప్రాంతాల్లో క్లౌడ్ బరస్ట్, కొండచరియలు విరిగిపడతాయి. ఈ ఘటనల్లో భారీగా ప్రాణ నష్టం జరుగుతుంది' అని ఆయన ఎక్స్ అకౌంట్లో పోస్ట్ చేశారు. ఆయన చెప్పిన విధంగానే వయనాడ్‌లో ప్రకృతి విరుచుకుపడింది. వందల సంఖ్యలో ప్రజల ప్రాణాలను బలితీసుకుంది. తాజాగా కేసీఆర్ రాజకీయ ప్రయాణంపై కూడా ప్రశాంత్ పాజిటీవ్‌గా జోస్యం చెప్పడంతో బీఆర్ఎస్ శ్రేణులు ఫుల్ ఖుషీలో ఉన్నాయి. కేసీఆర్ మళ్లీ సీఎం అవుతారంటూ సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తున్నారు.

## పొంచి ఉన్న తుఫాను ముప్పు..



-మొదటిపేజీ తరువాయి

దిశగా కదులుతూ బలపడి వాయుగుండంగా మారుతుందని పేర్కొంది. 23వ తేదీ నాటికి పశ్చిమ మధ్య బంగాళాఖాతంపై తుఫానుగా మారుతుందని పేర్కొంది. ఒడిశా, పశ్చిమ బెంగాల్ తీరానికి చేరుకునే అవకాశం ఉందని పేర్కొంది. పశ్చిమ మధ్య బంగాళాఖాతం ఉత్తర తమిళనాడు తీరప్రాంతంలో ఉపరితల ఆవర్తనం సగటు సముద్రమట్టానికి 5.8 కిలోమీటర్ల ఎత్తులో కొనసాగుతుందని.. ఎత్తుకు వెళ్లే కొలది నైరుతి దిశగా వంగి ఉందని వివరించింది. ఈ క్రమంలో రాష్ట్రంలో ఆదివారం ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, రాజన్న సిరిసిల్ల, కొత్తగూడెం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో వర్షాలుపడేందుకు అవకాశం ఉందని వివరించింది. ఈ క్రమంలో ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. అలాగే, ఈ నెల 25 వరకు పలుచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశాలున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం చెప్పింది.

# సంపాదకీయం

## అమెరికా డ్రామా... కెనడా ఓవరాక్షన్

భారత్.. ఇప్పుడు ప్రపంచ దేశాలన్నీ కలవరిస్తున్న పేరు. ఒక విధంగా, అభివృద్ధి చెందుతున్న దేశాల్లో అత్యంత వేగంగా పరుగులు పెడుతున్న దేశం కూడా భారతదేశమే. ప్రపంచ ఉద్రిక్తతల మధ్య శాంతి జెండాను పట్టుకొని, సగర్వంగా ముందుకు నడుస్తున్న దేశం. అంతర్జాతీయ వేదికలపై అగ్రదేశాలతో సమానమైన స్థానాన్ని దక్కించుకుంటున్న దేశం. అయితే, ఈ సామర్థ్యమే పాశ్చాత్య దేశాలను భయపెడుతుందా..? అందుకే, భారత్‌పై నిందారోపణలు చేస్తున్నారా..? మొన్నటి వరకూ కెనడా, భారత్‌లకే పరిమితమైన వివాదంలో ఇటీవల అమెరికా కాలుపెట్టింది. ఒక విధంగా, కెనడాకు, భారత్‌కు మధ్య పుల్ల పెట్టింది అమెరికానే అనే వాదనలూ ఉన్నాయి.ఇప్పుడు చూస్తే, బ్రిటన్ కూడా తగుదునమ్మా అని తల దూర్చడానికి వచ్చింది. దీనికి తోడు.. తాజాగా ఫారిన్ ఇంటర్‌ఫరెన్స్ కమిషన్ ముందు కెనడా ప్రధాని ట్రూడో విచిత్రమైన వాదన చేశాడు. చైనా, రష్యా బ్రాకెట్‌లో ఇండియాను దూర్చడానికి తెగ ప్రయత్నించాడు. అందుకే.. కాస్త లోతుగా వెళ్లి ఆలోచిస్తే చాలా అనుమానాలు కలుగుతున్నాయి. ఒక వైపు కెనడా ఓవరాక్షన్ చేస్తుంటే.. మరోవైపు, అమెరికా డ్రామాలు స్పష్టంగానే తెలుస్తున్నాయి. ఇప్పుడిక, యూరప్ కూడా ఇండియాపై ఆరోపణలు చేయడానికి రెడీ అవుతోంది. ఈ పరిణామాలన్నీ చూస్తుంటే.. ఇదేదో కావాలని చేస్తున్న ప్రచారంలా కనిపిస్తోంది. భారత్‌ను టార్గెట్ చేస్తూ ఏదో కుట్ర పన్నుతున్నారనే అనుమానం వస్తుంది.ఖలిస్థాన్ అనుకూల ఉగ్రవాది హర్దీప్ సింగ్ నిజ్జార్‌ను భారతీయ ఏజెంట్లు చంపారనే ఆరోపణ వ్యవహారంలో ఫారిన్ ఇంటర్‌ఫరెన్స్ కమిషన్ ముందు కెనడా ప్రధాని ట్రూడో చాలా డ్రామా చేశాడు. సమాధానాలు వెతుక్కుంటూ.. తడబడుతూ.. మధ్య మధ్యలో చాలా గ్యాప్‌లు ఇచ్చిన ట్రూడో మాటతీరు చూస్తే, భారత్‌ను నిందించడానికి కష్టపడి కథలు అల్లినట్లు స్పష్టంగా అర్థమయ్యింది. అక్టోబర్ 16న, ఫారిన్ ఇంటర్‌ఫరెన్స్ కమిషన్ ముందు కెనడా ప్రజాస్వామ్యంలో విదేశీ జోక్యం గురించి కెనడా ప్రధాని ట్రూడో దాదాపు 6 గంటల పాటు తన వాగ్మూలాన్ని ఇచ్చారు. ఇందులో భాగంగా.. నిజ్జర్ హత్య కేసులో భారత ఏజెన్సీ ప్రమేయానికి సంబంధించి తన వద్ద ఎలాంటి 'రుజువు చేసే సాక్ష్యం' లేదని వెల్లడించాడు. అయితే గత సంవత్సర మొదటి సారి చేసిన ఆరోపణల నాటికే తన వద్ద ఇంటెలిజెన్స్ రిపోర్ట్ ఉందని వెల్లడించిన ట్రూడో ఇప్పుడు మాట మార్చి.. భారత్‌తో కెనడా ఎలాంటి సాక్ష్యాధారాలను పంచుకోలేదని ఒప్పుకున్నాడు. కేవలం భారత్‌తో కలిసి పని చేయడానికి మాత్రమే ప్రయత్నించాననీ.. కానీ, భారత్ రుజువు కావాలని డిమాండ్ చేస్తూనే ఉందని వెల్లడించాడు.భారత్‌పై అనుమానానికి వివరణ ఇస్తూ.. "మీ భద్రతా ఏజెన్సీలోనే రుజువు ఉందనీ.. మీరే రుజువు కనిపెట్టాలని" భారత్‌తో చెప్పినట్లు ఫారిన్ ఇంటర్‌ఫరెన్స్ కమిషన్ ముందు ట్రూడో వ్యాఖ్యానించారు. "కెనడా సార్వభౌమాధికారాన్ని భారత్ ఉల్లంఘించిందనీ.. కెనడా పౌరులకు ఉండే భావ ప్రకటన స్వేచ్ఛను నేరంగా చూపుతుందని" అవహేళనగా మాట్లాడారు. నిజ్జర్ హత్యలో భారత ప్రభుత్వం సాక్ష్యాన్ని చూపించమని అడగుతుంటే? కెనడాలోని భారత వేర్పాటువాదుల భావ ప్రకటనా స్వేచ్ఛను సమర్థిస్తూ ప్రధాని ట్రూడో విచిత్ర వాదన చేశారు. అయితే, ట్రూడో వాగ్మూలాన్ని బట్టి ఒకటి స్పష్టంగా అర్థమవుతుంది. నిజ్జర్ హత్యలో భారత ఏజెన్సీల పాత్ర ఉందన్న ఆరోపణలో ఎలాంటి సాక్ష్యాలు కెనడా దగ్గర లేవని గత ఏడాదిగా భారత్ చేస్తున్న వాదనలు నిజమని తేలింది. నిజానికి, కెనడాలో ప్రజల మద్దతును కోల్పోతున్న ట్రూడో.. తన రాజకీయ ప్రయోజనాల కోసం? పదే పదే కెనడా సార్వభౌత్వం అనే పదాన్ని వాడుతూనే ఉన్నారు. అలాగే, భారత్ కెనడా ప్రభుత్వాన్ని, కెనడీయన్లను అవమాన పరిచిందటూ వ్యాఖ్యానించారు. "కెనడా సార్వభౌమాధికారంలో భారత్ జోక్యం చేసుకొని, చాలా భయంకరమైన తప్పు చేసిందనీ.. కెనడా దానికి స్పందించాల్సిన అవసరం ఉందంటూ" రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారు.ఇక, గతేడాది అమెరికా కూడా అమెరికాలో నివశిస్తున్న సిక్కు వేర్పాటు వాది గురుపత్వంత్ సింగ్ పన్నూన్‌ను హత్య చేయాలని భారత్ ఏజెన్సీ స్కెచ్ వేసిందని ఆరోపించింది. దీనిపై ఇప్పటికీ వాదోపవాదాలు జరుగుతూనే ఉన్నాయి. నిజానికి, కెనడా ఇంత దురుసుగా ప్రవర్తించడం వెనుక అమెరికా హస్తం ఉందనే అనుమానాలు కూడా లేకపోలేదు. ఒక విధంగా ఆలోచిస్తే.. కెనడాకు, భారత్‌కు మధ్య వివాదం రేగడానికి అమెరికానే కారణమనే వాదనలు గతంలోనే వినిపించాయి. కెనడాకు చెందిన సిక్కు వేర్పాటువాది హర్దీప్ సింగ్ నిజ్జార్ హత్య తర్వాత యునైటెడ్ స్టేట్స్‌లోని గూఢచారి సంస్థలు కెనడాకు సమాచారం అందించాయి.హత్యలో భారతదేశ ప్రమేయం ఉందని కెనడా నిర్ధారించుకుందని" పాశ్చాత్య మిత్రరాజ్యాల అధికారులు వెల్లడించినట్లు గతేడాది న్యూయార్క్ టైమ్స్ నివేదించింది. అయితే, కెనడా "అత్యంత ఖచ్చితమైన గూఢచారాన్ని" అభివృద్ధి చేసుకొని, ఆ తర్వాతే ప్రధాని ట్రూడో, భారత్‌ను దోషిని చేసి మాట్లాడాడని కెనడా అధికారులు తెలిపారు. కానీ, కెనడాలోని యునైటెడ్ స్టేట్స్ రాయబారి డేవిడ్ కోహెన్ ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో? నిజ్జర్ హత్యలో భారత్ హస్తం ఉందని ట్రూడో చేసిన బహిరంగ ఆరోపణ వెనుక "ఫైవ్ ఐస్ భాగస్వాముల మధ్య షేర్డ్ ఇంటెలిజెన్స్" ఉందని వెల్లడించారు. ఈ ఐదు దేశాల షేర్డ్ ఇంటెలిజెన్స్‌లో అమెరికా ప్రధాన హస్తంగా పనిచేస్తుంది.నిజానికి ఈ ఫైవ్ ఐస్ అలయెన్స్ అనేది ఒకటుందని బయట ప్రపంచానికి తెలియకపోవడం విశేషం. భారత్, కెనడాల మధ్య గతేడాది దౌత్యపరమైన ఉద్రిక్తతల తర్వాత మాత్రమే.. మొదటిసారిగా యునైటెడ్ స్టేట్స్ అధికారికంగా ఈ "ఫైవ్ ఐస్ భాగస్వాముల మధ్య ఉన్న షేర్డ్ ఇంటెలిజెన్స్" ఉందని ధృవీకరించింది. ఇదే నిజ్జర్ హత్యలో భారత ప్రభుత్వ ప్రమేయం గురించి కెనడా ప్రధాన మంత్రి జస్టిన్ ట్రూడోకు తెలియజేసింది. తాజా వాగ్మూలంలో కూడా ప్రధాని ట్రూడో దీన్ని అంగీకరించారు. ఫైవ్ ఐస్ ఇంటిలిజెన్స్ ఇచ్చిన సమాచారంతోనే తాను భారత్‌ను అనుమానించినట్లు వెల్లడించారు. ఇక, ఈ ఆరోపణల నేపథ్యంలో.. గతేడాది సెప్టెంబర్ నెలలో, అమెరికా విదేశాంగ కార్యదర్శి ఆంటోనీ జె. బ్లింకెన్ కెనడియన్ దర్యాప్తుకు సహకరించాలని భారతదేశానికి విజ్ఞప్తి చేశాడు. ఈ వ్యాఖ్యలు చేస్తూనే, అమెరికాకు భారతదేశానికి మధ్య ఎటువంటి దౌత్యపరమైన ఇబ్బందులూ రాకుండా ఉండటానికి కూడా తీవ్రంగా ప్రయత్నించాడు. ఎందుకంటే, అమెరికా బద్ధ శత్రువైన చైనాకు చెక్ పెట్టడానికి భారత్‌ను వాడుకోవడం అమెరికాకు అత్యవసరం. అందుకే, భారత్‌ను సన్నిహిత భాగస్వామిగా కోరుకుంటున్న అమెరికా? వెనక నుండే పావులు కదిపింది.ఇక, ఇప్పుడు ఈ డ్రామాలో యూనైటెడ్ కింగ్‌డమ్ కూడా కొత్తగా చేరింది. భారత్‌కు వ్యతిరేకంగా మాట్లాడటానికి నాకు కూడా కొన్ని డైలాగులు ఇచ్చారు అన్నట్లు తన పాత్రను పోషిస్తుంది. అక్టోబర్ 16న, యూకే 'ఫారిన్, కామన్వెల్త్ డెవలప్‌మెంట్ ఆఫీస్-ఈఅఈఅూ'.. కెనడా, భారత్ మధ్య నడుస్తున్న దౌత్య వివాదంలో కెనడాకు మద్దతుగా ప్రకటన విడుదల చేసింది. "కెనడా చట్టపరమైన ప్రక్రియలో భారత్ సహకరించాలనీ.. ఈ దౌత్య సమస్యలో తదుపరి దశ భారత్ నుండి రావాల్సిన సహకారమేనని" పేర్కొంది. అలాగే, కెనడా న్యాయవ్యవస్థపై యూకేకి పూర్తి విశ్వాసం ఉందనీ.. కెనడా సార్వభౌమాధికారం, చట్టాన్ని గౌరవించడం చాలా అవసరం' అని వకాల్తా పుచ్చుకుంది. అయితే, ఇటీవల, కెనడా నుండి భారత్ తన హైకమిషనర్ సంజయ్ వర్మతో పాటు మరో ఐదుగురు దౌత్యవేత్తలను ఉపసంహరించుకోవడం.. భారతదేశం నుండి తాత్కాలిక హైకమిషనర్‌తో సహా ఆరుగురు కెనడా దౌత్యవేత్తలను భారత్ బహిష్కరించిన తర్వాత ఈ దౌత్యపరమైన వివాదంలో యూకే జోక్యం చేసుకుంది.

# తొలిజ్ఞానపీఠ అవార్డు గ్రహీత

తెలుగు వారికి తొలి జ్ఞానపీఠాన్ని అందించిన బహుముఖ ప్రజ్ఞులు కవిసమ్రాట్ శ్రీ విశ్వనాథ సత్యనారాయణ. విశ్వనాథ వారి ఏ రచన అయినా సరే భారతీయ ఆత్మను, జీవుని వేదనను ప్రతిబింబించేదే. ప్రతీ అక్షరంలోను అసాధారణ ఊహాశక్తిని, అద్భుత రచనాశైలిని నింపి పాఠకుల హృదయాలలోకి పరుగులెత్తించ గలిగిన శక్తి ఆయన సొంతం. తెలుగు సాహిత్య ప్రక్రియల్లో విశ్వనాథ వారు స్పృశించని ప్రక్రియ లేదు. తన రచనల ద్వారా కులాతీత, మతాతీత విధానాలను ఎండగట్టారు. ఆధునిక తెలుగు రచయితల్లో ఆయన పేరు లేకుండా తెలుగు సాహిత్య చరిత్ర గురించి వివరించడం అసాధ్యం. విశ్వనాథ 1895, సెప్టెంబరు 10న కృష్ణా జిల్లా నందమూరు గ్రామంలో జన్మించాడు. తండ్రి శోభనాద్రి, తల్లి పార్వతమ్మ. ఈయన భార్య వరలక్ష్మమ్మ. విద్యాభ్యాసము నందమూరు, ఇందుపల్లి, మరియు పెదపాడు గ్రామాల్లోను, పై చదువులు బందరు పట్టణంలోను సాగాయి. బందరు హైస్కూలులో తిరుపతి వేంకట కవులలో ఒకరైన చెళ్ళపిళ్ళ వేంకట శాస్త్రి తెలుగు ఉపాధ్యాయునిగా లభించడం ఆయన అదృష్టం. బి.ఎ. తరువాత విశ్వనాథ బందరు హైస్కూలులోనే ఉపాధ్యాయునిగా చేరాడు. ఉద్యోగం చేస్తూనే మద్రాసు విశ్వవిద్యాలయం నుంచి ఎమ్.ఎ. పట్టా సాధించాడు. తరువాతి కాలంలో ఈయన వివిధ కళాశాలల్లో అధ్యాపక పదవులు నిర్వహించాడు. బందరు నేషనల్ కాలేజి (1928), గుంటూరు ఆంధ్రా క్రిస్టియన్ కాలేజి (ఏసీ కాలేజీ) (1938 వరకు), విజయవాడ లో ఎస్.ఆర్.ఆర్., సి.వి.ఆర్. కాలేజి (1938-1959), కరీంనగర్ ప్రభుత్వ ఆర్ట్స్, సైన్స్ కాలేజి (1959) మొదలైన కళాశాలల్లో ఆయన పని చేసాడు. 1957 లో విశ్వనాథ ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ ఉపాధ్యక్షుడుగానూ, 1958లో విధానమండలికి నామినేటెడ్ సభ్యుడుగానూ పని చేశాడు. మహాత్మా గాంధీ నడుపుతున్న సహాయ నిరాకరణోద్యమంలో పాల్గొనడం కోసం ఉద్యోగాన్ని వదులు కున్నాడు. 1916 లో "విశ్వేశ్వర శతకము" తో విశ్వనాథ రచనా ప్రస్థానము ప్రారంభ మైనది. అప్పటి జాతీయోద్యమ ప్రభావంతో ఆ సమయంలోనే "ఆంధ్ర పౌరుషము" రచించాడు. 1920 నాటికే తెలుగులో ప్రసిద్ధ కవిగా గుర్తింపు తెచ్చు కొన్నాడు. 1961 లో కరీంనగర్ ప్రభుత్వ కళాశాలలో ప్రాచార్యునిగా పదవీ విరమణ చేసిన తరువాత పూర్తి స్థాయిలో తన సమయాన్ని సాహితీ వ్యాసాంగానికే కేటాయించాడు. తరువాత విశ్వనాథ రచనా పరంపర పుంఖానుపుంఖాలుగా కొనసాగింది. 25 పైచిలుకు కావ్యాలు, 6 శతకాలు, 13 గేయ కావ్యాలు, 15 నాటకాలు, 88 నవలలు, 10 సంస్కృత నాటకాలు, 10 విమర్శన గ్రంథాలు, మరెన్నో వ్యాసాలు, ఉపన్యాసాలు... తెలుగుభాషకు విశ్వనాథ ఎనలేని సేవలు అందించాడు. ఆయన రచనలను కొన్ని ఇతర భాషలలోకి అనువదించారు. రేడియో కోసం నాటకాలు, ప్రసంగాలు రూపొందించాడు.విశ్వనాథ రచనల్లో ప్రత్యేకంగా చెప్పుకోవాల్సినవి... ఆంధ్ర పౌరుషము, రామాయణ కల్పవృక్షము, వేయిపడగలు, కిన్నెరసాని పాటలు, పురాణవైర గ్రంథమాల, కాశ్మీర చారిత్రిక నవలలు, విశ్వనాథ మధ్యాక్కఱలు, నన్నయ ప్రసన్నకథాకలితార్థయుక్తి వంటివి. తెలుగు తనమన్నా, తెలుగు భాష అన్నా విశ్వనాథకు ప్రత్యేక అభిమానం. ఆంధ్ర పౌరుషం, ఆంధ్రప్రశస్తి ఆయన మొదటి రచనల లోనివి. విశ్వనాథ రచనలలో ఆయన పాండిత్యమే కాక, రచనాశిల్పం, పాత్ర చిత్రణ, చారిత్రక అవగాహన, వ్యక్తిత్వం అద్భుతంగా కనిపిస్తుంటాయి. తన రచనలలో శ్రీమద్రామాయణ కల్పవృక్షం (జ్ఞానపీఠ అవార్డు లభించినది) తనకు వ్యక్తిగతంగా ఎంతో తృప్తినిచ్చిందని అంటుండే వాడు.



ఎందరో కవులు వ్రాసినా మళ్ళీ ఎందుకు వ్రాయాలంటే రోజూ తింటున్నామని అన్నం తినడం మానివేయడం లేదుగదా అన్నాడు. వేయిపడగలు నవలను మాజీ ప్రధాన మంత్రి పి.వి.నరసింహారావు "సహస్రఫణ్" పేరుతో హిందీ లోకి అనువదించాడు. భారతీయ సంస్కృతి, ఆచారం, విశేషాలు, మధ్య తరగతి జీవన విధానాలు ఈ నవలలో విశేషంగా చూప బడ్డాయి. తమిళనాడులోని మదురై ప్రాంతం నేపథ్యంలో వచ్చిన నవల "ఏకవీర"ను పుట్టపర్తి నారాయణాచార్యులు మళయాళంలోనికి, అంబటిపూడి హనుమయ్య తమిళంలోనికి అనువదించారు. ఏకవీర సినిమా కూడా వచ్చింది. ఆ సినిమా కు సి.నారాయణరెడ్డి మాటలు, పాటలు సమకూర్చాడు. విశ్వనాథ వ్యక్తిత్వం ప్రాచీన విధానాలకు, ఆచారాలకు కట్టుబడ్డది. భారతీయత మీద, తెలుగుదనం మీద అభిమానం కలిగింది. తన అభిప్రాయాలను, ఇష్టాయిష్టాలను నిక్కచ్చిగా తెలిపేవాడు. ఈ కారణంగా విశ్వనాథను వ్యతిరేకించిన వారు చాలామంది ఉన్నారు. ఛాందసుడు అనీ, "గతకాలమె మేలు వచ్చుకాలము కంటెన్" అనేవాడు అనీ (శ్రీశ్రీ విమర్శ) విమర్శించాడు. విశ్వనాథకు పాశ్చాత్య సాహిత్యం అంటే పడదని అనుకొంటారు. కాని ఆయన పాశ్చాత్య సాహిత్యం పట్ల గౌరవం కలిగి ఉండేవాడు. షేక్స్‌పియర్, మిల్టన్, షెల్లీ వంటి కవుల రచనలను ఆసాంతం పరిశీలించాడు. 1964లో ఆంధ్ర విశ్వ కళాపరిషత్ "కళాప్రపూర్ణ" తో సన్మానించింది. 1942లో గుడివాడ లో "గజారోహణం" సన్మానం జరిగింది. 1956 లో షష్టి పూర్తి వేడుకలు కూడా గుడివాడలో ఘనంగా జరిగాయి. శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం డి.లిట్ పట్టాతో సన్మానించింది. 1962 లో "విశ్వనాథ మధ్యాక్కఱలు" రచనకు కేంద్రసాహిత్య అకాడెమీ వారి బహుమతి లభించింది. 1970 లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం "ఆస్థాన కవి"గా గౌరవించింది. 1970 లో భారత ప్రభుత్వము "పద్మభూషణ పురస్కారం"తో గౌరవించింది. జ్ఞానపీఠ అవార్డు పొందిన తొలి రచయిత. కొన్ని రచనలను రేడియో నాటికలుగా మలిచారు. ఆయన రచనలను ఇతర భాషల్లో కూడా అనువదించారు. విశ్వనాథ చేపట్టని ప్రక్రియ కాని, ప్రయోగం కానీ లేదు. నవల, కథ , నాటిక, పాట, ఏదైనా తగిన పరిష్కారాన్ని అందించే విధంగా ఉండటం స్పష్టంగా కనిపిస్తుంది. ఆయన పద్య రచన అపూర్వం. సంస్కృత నాటకాల్లో గుప్త పాశుపతం, అమృత శర్మిష తెలుగు నాటకాల్లో కనకరాజు, అనార్కలి ప్రసిద్ధమైనవి. ఆయన కొన్ని పత్రికలకు సంపాదకులుగా కూడా పని చేశాడు. కొంతకాలం ఆయన ఆంధ్రప్రదేశ సాహిత్య అకాడమికి ఉపాధ్యక్షుడుగా ఉన్నాడు. విశ్వనాథ రచనల్లో ప్రత్యేకంగా ఆంధ్రపౌరుషము, రామాయణ కల్పవృక్షము, వేయిపడగలు, కిన్నెరసాని పాటలు, పురాణవైర గ్రంథమాల, కాశ్మీర చారిత్రిక నవలలు, విశ్వనాథ మధ్యాక్కఱలు, నన్నయ ప్రసన్నకథాకలితార్థయుక్తి వంటివి. తెలుగు తనమన్నా, తెలుగు భాష అన్నా విశ్వనాథకు ప్రత్యేక అభిమానం. ఆంధ్ర పౌరుషం, ఆంధ్రప్రశస్తి ఆయన మొదటి రచనల లోనివి. విశ్వనాథ రచనలలో అతని పాండిత్యమే కాక, రచనాశిల్పం, పాత్ర చిత్రణ, చారిత్రక అవగాహన అద్భుతంగా కనిపిస్తుంటాయి. ఆయన చేసిన "రామాయణ కల్పవృక్షము" అనే పుస్తక రచనకు గాను జ్ఞాన పీఠ అవార్డు అందు కున్నారు. కోల్‌కతా, ముంబయి ఢిల్లీ, మద్రాసు, బెంగుళూరు వంటి పట్టణాల్లో ఆయన పొందిన సత్కారాలు అపూర్వమైనవి. 1964లోఆంధ్ర విశ్వ కలా పరిషత్ విశ్వనాథను "కళా ప్రపూర్ణ" బిరుదుతో సత్కరించారు. భారత ప్రభుత్వం "పద్మభూషణ్" బిరుదుతో గౌరవించింది. ఇతర ప్రభావాలు, ప్రలోభాలు లేని విశ్వనాథ స్వాతంత్ర్య రచనా శైలిని స్పృశిస్తూ గురువు చెళ్ళపిళ్ళ వేంకటశాస్త్రి తన శిష్యుని గురించి ఇలా అన్నాడు..."నా మార్గమ్మును కాదు, వీని దరయన్ నా తాత ముత్తాతలందే మార్గమ్మును కాదుబీ మార్గమది యింకేదో యనంగా వలెన్ సామాన్యుండన రాదు వీని కవితా సమ్రాట్ వవుత మా హేతువై,యీ మచ్ఛిష్యుని దా వరించినది, నేనెంతే ముదంబందెదన్". కవిగా పండితునిగా, నవలా రచయితగా, నాటక కర్తగా, విమర్శకుడుగా, గాయకుడిగా రాణించిన విశ్వనాథ 1976 అక్టోబరు 18న తనువు చాలించారు. ఆ అద్భుత ప్రతిభాశాలి నడిచిన సాహితీసేవా మార్గంలో నేటి యువత చిత్తశుద్ధితో అడుగులు వేయాలని ఆశిద్దాం. సూర్యుని కాంతి, చంద్రుని వెన్నెల, కృష్ణమ్మ పరవళ్ళు, గోదారి చల్లదనం ఉన్నంతవరకు తెలుగు సాహిత్య అభిమానుల గుండెల్లో విశ్వనాథ మరియు ఆయన రచనలు చిరస్మరణీయం.

# మూసీకి ఇది పునర్జీవనం

మూసీ నది ప్రక్షాళన అభివృద్ధిని వ్యతిరేకించే వాళ్లు ఒక్కసారి...మూసీ పరివాహక ప్రాంతాల్లో నివసిస్తున్న వాళ్ల జీవితాలను గుర్చి మనసుతో ఆలోచించండి. వాళ్లను అలానే మురికి కూపంలోనే వదిలేసి, మనం మాత్రం ఏసీ బంగ్లాలో నివసిస్తూ, రాజకీయ పబ్బం గడపడటం ఎంతవరకు సమంజసమో..? దీనిపై విమర్శించే వారు మానవతా కోణంలో ఆలోచించాలి. అధికార పార్టీపై పగ, ప్రతీకారం కోసం అమాయక ప్రజల భవిష్యత్తును ఫణంగా పెట్టడం ఎంతవరకూ సమంజసమో.. బీఆర్ఎస్ పార్టీ నేతలు తేల్చుకోవాల్సిన సమయం ఆసన్నమైంది. మూసీనది కాలుష్యం ఉమ్మడి నల్గొండ, రంగారెడ్డి, హైదరాబాద్ పరిసర ప్రజలను తీవ్రంగా ఇబ్బంది పెడుతోంది. మూసీ అంటే.. ఒక్కప్పుడు రంగారెడ్డి, హైదరాబాద్, నల్లగొండ జిల్లాలకు జీవనాడి. కానీ ఇప్పుడు మూసీ అంటే ఓ కాలకూట విషం అన్న అభిప్రాయం నేడు ప్రబలంగా ఉంది. ఈ నదిలో కేన్సర్ కారకాలైన ఆర్సెనిక్, క్రోమియం, కాపర్, నికిల్, లెడ్ తదితర భార లోహాలున్నట్లు ఎన్‌జీఆర్ఐ తన పరిశీలనలో గుర్తించింది. ఈ కలుషితమైన నీరు ప్రజల ఆరోగ్యానికి భారీగా హాని చేస్తోందనీ ముఖ్యంగా వివిధ రకాలైన కేన్సర్‌లు, మూత్రపిండాల వ్యాధులు, చర్మ వ్యాధులు, అబార్షన్లు, కీళ్ల నొప్పులు, కడుపు నొప్పి, గొంతు నొప్పి తదితర రోగాల బారిన పడతారని, వ్యవసాయ భూములు పంటలకు పనికి రాకుండా పోతాయనీ. చెరువుల్లో చేపలు, గడ్డిమేసే పశువులు, నీళ్లు తాగే పక్షులు సైతం పునరుత్పత్తి శక్తిని కోల్పోయే ప్రమాదముందని పరిశోధనలు తేల్చాయి. నల్గొండ ఫ్లోరైడ్ కష్టం చెప్పుకుంటే తీరేది కాదు.. ఇక్కడ భూగర్భ జలాలనే కాకుండా, ఉపరితల జలాలను కూడా శుద్ధి చేసి వాడాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ, కేంద్ర జలశక్తి సంస్థ చెప్పింది. కానీ గతంలో పాలించిన ప్రభుత్వాలు దాన్ని అమలు చేయలేదు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తెలంగాణ నిర్లక్ష్యానికి గురైనట్లే, నాటి టీఆర్ఎస్ ప్రభుత్వం కూడా నల్గొండ సమస్య పరిష్కారానికి ఏ మాత్రం చొరవ చూపలేదు. మూసీ నది కాలుష్యం ఉమ్మడి నల్గొండ, రంగారెడ్డి, హైదరాబాద్ పరిసర ప్రజలను తీవ్రంగా ఇబ్బంది పెడుతోంది. ఈ మధ్యనే వచ్చిన నదులనీటి నాణ్యతా ఇండెక్స్‌లో మూసీ రివర్ నీటిలో ఆక్సీజన్ స్థాయిలను ప్రభావితం చేసే టర్బిడిటీ స్థాయిలు 1- 4 మధ్యన ఉండాల్సిన స్థానే, దామరచర్ల దగ్గర 15 గా, వలిగొండ దగ్గర 13 గా, వాడపల్లి దగ్గర 13గా ఉంది. బీఓడీ (బయోలాజికల్ ఆక్సిజన్ డిమాండ్) స్థాయిలు 3 మిల్లీ గ్రాముల కంటే తక్కువ ఉండాలి. కానీ వలిగొండ దగ్గర 10.01 శాతం ఉంది. డయేరియా, జ్వరం, చర్మ వ్యాధులకు కారణమయ్యే భయంకరమైన కోలిఫాం బ్యాక్టీరియా తాగునీటిలో అసలే ఉండకూడదు. కానీ, దామరచర్లలో 1400గాను, వలిగొండ ప్రాంతంలో 2200 గాను, వాడపల్లి దగ్గర 1500గాను ఉంది. మూసీ నీటితో సాగు చేసే పంటలు, కూరగాయలను మేడ్చల్ మల్కాజ్‌గిరి, రంగారెడ్డి, హైదరాబాద్ వాసులు దశాబ్దాలుగా వాడుతున్నారు. ఈ నదిలో కాలుష్యానికి కారణం నిత్యం వందలాది పరిశ్రమలు, ఔషధ కంపెనీలు తమ వ్యర్థాలను నదిలోకి వదులుతుండటం. కాటేదాన్, పటాన్‌చెరు, జీడిమెట్ల, కూకట్‌పల్లి, సనత్‌నగర్, ఆజామాబాద్, ఉప్పల్, మల్లాపూర్, నాచారం ఇండస్ట్రియల్ ఏరియాల నుండి విషరసాయనాలు నేరుగా మూసీలో వదిలేయడం అతి ప్రధాన సమస్యగా మారింది. హెచ్ఎండీఏ పరిధిలోని ఇళ్ల నుండి వచ్చే డ్రైనేజీ నీళ్లు, వ్యర్థ పదార్థాలన్నీ ఇప్పుడు మూసీలోనే కలుస్తున్నాయి. ఈ విషపు నీళ్లు ఉమ్మడి నల్లగొండ జిల్లా మీదుగా కృష్ణాలో కలుస్తూ విషాన్ని పంచుతుంది. హైదరాబాద్‌లో నిత్యం 2000 ఎంఎల్‌డీల వరకు మురుగు, రసాయనాలతో కూడిన వ్యర్థజలాలు మూసీలో కలుస్తున్నాయి. ఇందులో కేవలం 800 ఎంఎల్‌డీల నీటినే ఎస్‌టీపీల ద్వారా శుద్ధి చేస్తున్నారు. మిగతాది శుద్ధి లేకుండానే మూసీకి వదులుతున్నారు. ఫలితంగా మూసీ డంపింగ్ యార్డుగా మారిపోతోంది. రెండేళ్ల కిందట మూసీలోకి 350 మిలియన్ లీటర్ల కాలుష్యం మాత్రమే వెళ్లగా ఇప్పుడది 1,625 మిలియన్ లీటర్లకు పెరిగింది. మూసీ అభివృద్ధి ప్రాజెక్టు పనులు ప్రారంభమవ్వాలంటే ముందుగా మూసీ వెంట వివిధ ప్రాంతాల్లో ఎన్నో ఏళ్లుగా నివాసం ఉంటున్న ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌లోని అక్రమణలన్నీ తొలగించాలనీ మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఎంఆర్‌ఎఫ్‌డీసీఎల్) నిర్ణయించింది. ఇందుకు వివిధ శాఖల అధికారులతో పశ్చిమాన ఔటర్ రింగ్ రోడ్డు నుంచి తూర్పున కొర్రెముల వద్ద ఉన్న ఔటర్ వరకు సర్వేను పూర్తిచేశారు. నార్సింగ్ నుంచి నాగోల్ బ్రిడ్జి వరకు దాదాపు 25 కిలోమీటర్ల మేర ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌లో 12 వేలకు పైగా అక్రమణలు ఉన్నట్లు గుర్తించింది. చాలావరకు 30, 40, 60 గజాల్లోనే పేద ప్రజలు ఇళ్లు కట్టుకున్నారు. మధ్యలో 10 అడుగుల దారి కూడా లేకుండానే నిర్మించుకున్నారు. కొన్ని ప్రాంతాల్లో ఏకంగా కాలనీలే వచ్చేశాయి. కొందరు గోదాములు, షెడ్‌లు ఏర్పాటు చేసి పెద్దఎత్తున వ్యాపారాలు నిర్వహిస్తున్నారు. సర్వం కోల్పోయిన కుటుంబాలకు ఉచిత వసతి గృహాలు, ఉచిత రవాణా సౌకర్యం కల్పించి వాళ్లను సంతృప్తి పరిచిన తర్వాతనే మూసీ నది ప్రక్షాళన అభివృద్ధి చేపట్టాలి. లేకపోతే అమాయకులకు అన్యాయం చేసిన వారిగా చరిత్రలో నిలిచిపోయే అపవాదు ఉంటుందని ప్రభుత్వంలోని పెద్దలు గ్రహించాలి. ఇప్పటికైనా మూసీ నదిని ప్రక్షాళన, అభివృద్ధి చేయకుండా ఇలానే వదిలేస్తే.. రాబోయే రోజుల్లో మరింత తీవ్రమై ఉమ్మడి నల్గొండ, హైదరాబాద్ జిల్లా ప్రజల మనుగడ ప్రశ్నార్థకం అయ్యే అవకాశం ఉంది. మూసీ అభివృద్ధి ఫోరం పేరుతో గత ప్రభుత్వ హయాంలో మాజీ మంత్రి హరీష్ రావు జపాన్ వద్ద రూ.1000 కోట్లు తీసుకువచ్చి ఎలాంటి అభివృద్ధి పనులు చేయకపోగా నేడు రాజకీయ పబ్బం కోసం మూసీ పరివాహక ప్రాంత గృహ నిర్మాణదారులకు అండగా ఉంటామని మాట్లాడటం విడ్డూరంగా ఉంది. ఆనాడు సాక్షాత్తు నాటి సీఎం కేసీఆర్ మూసీ నది ప్రక్షాళనకు అందరూ సహకరించాలని మీడియాతో మాట్లాడిన మాటలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. కాబట్టి మూసీ నది ప్రక్షాళన ప్రయత్నాలకు, ప్రతిపక్షాలు రాజకీయ ప్రయోజనాలు ఆశిస్తూ అడ్డు పడవద్దని, ప్రజా ప్రయోజనాల దృష్ట్యా అవకాశవాద రాజకీయాలు మానుకోవాలని బీఆర్ఎస్ పార్టీ అధినేతలను తెలంగాణ సమాజం ప్రార్థించుతున్నది.

# వర్షాకాలం రైతులకు ఇవ్వాల్సిన రైతు భరోసా ఇవ్వకుండా కాంగ్రెస్ పార్టీ మోసం చేస్తుంది

**బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య**

**బెల్లంపల్లి,అక్టోబర్20(సూర్యరేఖ)** వర్షాకాలం రైతులకు ఇవ్వాల్సిన రైతు భరోసా ఇవ్వకుండా కాంగ్రెస్ పార్టీ మోసం చేస్తుందని బెల్లంపల్లి నియోజకవర్గం బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య ఆరోపించారు.మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణం ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య ఆధ్వర్యంలో రైతులు నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం రైతులకు వర్ష కాలం రైతు భరోసా తోపాటు రైతు బీమా రూ.4 వేలు పెన్షన్ తో పాటు గత ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు.గత ప్రభుత్వంలో కేసీఆర్ రైతుల పక్షాన అండగా నిలిచి ప్రతి పథకాన్ని రైతులకు అందజేశారని వారు గుర్తు చేశారు.ఈ ప్రభుత్వం రైతులకు మాట ఇచ్చి తప్పిందని, ఇప్పటికైనా మీరు ఇచ్చిన హామీని నిలబెట్టుకొని రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.



అలాగే మదుర్గం చిన్నయ్య ఆదేశల మేరకు నియోజకవర్గం లోని నేన్నెల తాండూర్,కాసిపేట మండలాలలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతులు, నియోజకవర్గ నాయకులు,కార్యకర్తలు,రైతులు పాల్గొన్నారు.

# ఈనెల 27న యాదవుల ప్రత్యేక సదర్ సమ్మేళనం.






**మాజీ ఎంపీ మందాడి అంజన్ కుమార్**

**బెల్లంపల్లి,అక్టోబర్ 20 (సూర్యరేఖ)** యాదవుల అధ్యక్షతన ఈనెల 27న నిర్వహించే సదర్ ఉత్సవాలను విజయవంతం చేయాలని డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్ ఆదివారం హైదరాబాద్ ఎమ్మెల్యే కోటర్స్ లో మర్యాదపూర్వకంగా మాజీ ఎంపీ మందాడి అంజన్ కుమార్ యాదవ్,రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్ లను కలిసి శాలువాతో సన్మానం చేయడం జరిగింది.ఈ సందర్భంగా డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్ మాట్లాడుతూ. మాజీ ఎంపీ మందాడి అంజన్ కుమార్ యాదవ్ అధ్యక్షతన జరగబోయే యాదవుల ప్రత్యేక సదర్ ఉత్సవాలు ఈనెల 27న ఎన్టీఆర్ స్టేడియం, ఇంద్రపార్క్ ఆవరణలో సదర్ ఉత్సవాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. సదర్ ఉత్సవాలకు ముఖ్యఅతిథులుగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క,తేజస్విని యాదవ్ యూపీ మాజీ సీఎం అఖిలేష్ యాదవ్ లు హాజరవుతున్నారని మాజీ ఎంపీ మందాడి అంజన్ కుమార్ యాదవ్ తెలిపారు.ఈ సదర్ సమ్మేళనం రాష్ట్రవ్యాప్తంగా అన్ని గొల్ల కురుమ సంఘంల నాయకులు పెద్ద ఎత్తున తరలివచ్చి సదర్ ఉత్సవాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల సంఘం వనపర్తి జిల్లా అధ్యక్షులు మధు యాదవ్,రైతు హక్కుల సాధన సమితి మంచిర్యాల జిల్లా అధ్యక్షులు కట్కూరి ప్రకాష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ కు రైతుల పాపం తగులుతుంది..






**రైతును బాధపెట్టిన ఈ ప్రభుత్వాలు నిలబడలేదు..**

**రైతుల పట్ల మొదటి నుంచి కాంగ్రెస్ వ్యతిరేక ధోరణి..**

**అమలు కానీ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్..**

**ప్రజలే తగిన బుద్ధి చెప్పడం ఖాయం..**

**బీఆర్ఎస్ పార్టీ మెదక్ నియోజకవర్గం ఇంచార్జ్ కంటారెడ్డి తిరుపతిరెడ్డి**

**రామాయంపేట,అక్టోబర్20(సూర్యరేఖ)** రైతులు పడుతున్న బాధ కాంగ్రెస్ ప్రభుత్వానికి పాపం తగులుతుందని బీఆర్ఎస్ మెదక్ నియోజకవర్గం ఇంచార్జ్ కంటారెడ్డి తిరుపతిరెడ్డి అన్నారు.రైతు భరోసానిధులు ఇవ్వమని వ్యవసాయ శాఖ మంత్రి ప్రకటించడం పట్ల బీఆర్ఎస్ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా ఆదివారం రామయంపేట పట్టణంలోని మెదక్ చౌరస్తాలో పార్టీ కార్యకర్తలు,నాయకులు,రైతులు ఆందోళన చేపట్టారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగింది.ఈ సందర్భంగా తిరుపతి రెడ్డి మాట్లాడుతూ...అమలుకు నోచుకొని హామీలు ఇచ్చి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందన్నారు.అధికారంలోకి రాగానే రైతులకు రుణమాఫీ చేస్తామని,రైతు భరోసా నిధులు పెంచుతామని రైతులను ఆశపెట్టి నేడు నట్టేట ముంచిందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులను బాధపెట్టిన ఈ ప్రభుత్వం కూడా మనుగడ సాగించలేదని కాంగ్రెస్ పార్టీకి కూడా అదే గతి పడుతుందని ఆయన అన్నారు.మాజీ సీఎం కేసీఆర్ చెప్పినట్లు కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రైతు భరోసా ఇవ్వరని ఆయన చెప్పిన మాటలు నేడు కాంగ్రెస్ పార్టీ నియం చేసిందన్నారు. రుణమాఫీ విషయంలో రైతులను అయోమయంలో పడేసి నేడు రైతు భరోసా నిధులు దసరాకు ఇస్తామని చెప్పడం మర్చిపోవడంతో పాటు బహిరంగంగా రైతు భరోసానిధులు ఇవ్వాలని ప్రకటించడం సిగ్గుచేటని ఆయన అన్నారు. మొదట్లో సబ్ కమిటీ వేశామని ఒకరు చెప్పడం,అర్హులను గుర్తిస్తున్నామని మరొకరు చెప్పడం,కొన్ని ఎకరాలకు మాత్రమే ఇస్తామని ఇంకొకరు చెప్పి రైతులను అయోమయానికి గురిచేసి తీర రైతు భరోస నిధులు ఇవ్వమని చేతులు దులుపుకుందన్నారు. ఇలాంటి చిత్తశుద్ధి లేని ప్రభుత్వం ఎక్కడ కూడా ఉండదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.కాంగ్రెస్ పార్టీ పూర్తి కాలం మనుగడ సాగించలేదని రైతులు,ప్రజలు తగిన బుద్ధి చెప్పడం ఖాయమన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ శాఖ అధ్యక్షుడు బెజవాడ నాగరాజు,మున్సిపల్ చైర్మన్ పల్లె జితేందర్ గౌడ్,రైతుబంధు సమితి మాజీ మండల కన్వీనర్ నర్సారెడ్డి,మాజీ ఏఎంసీ చైర్మన్ సరాఫ్ యాదగిరి,పిఎస్ సిఎస్ చైర్మన్ బాదే చంద్రం, పార్టీ నాయకులు నరేందర్ రెడ్డి, ఉమామహేశ్వర్, అందే కొండల్ రెడ్డి,కొత్త రాజేందర్,వగ్గు శ్రీకాంత్ సాగర్,కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## బెల్లంపల్లిలో కోనో కార్పాస్ చెట్లను తొలగించాలి..

**ఎంసిపిఐయు జిల్లాసహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ డిమాండ్**




**బెల్లంపల్లి,అక్టోబర్20(సూర్యరేఖ)** బెల్లంపల్లిలో కోనో కార్పాస్ చెట్లను తొలగించాలని ఏం సిపిఐయూ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ అన్నారు. ఆదివారం బెల్లంపల్లి ఎంసిపిఐయు పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పసులేటి వెంకటేష్ మాట్లాడుతూ...బెల్లంపల్లి పట్టణంలో కంట ఏరియా నుండి కొత్త బస్టాండ్ వరకు కోనో కార్పస్ చెట్లను పెట్టడం ఆయన మండిపడ్డారు. ప్రజలను మున్సిపల్ అధికారులు భయాందోళనలకు గురిచేస్తున్నారు.అంతేకాకుండా వేరే దేశాలలో బ్యాన్ చేసిన చెట్లను తీసుకువచ్చి బెల్లంపల్లి పట్టణంలో పెంచడం అనేది చాలా బాధాకరమని ఆరోపించారు.ఈ విషయంపై మున్సిపల్ అధికారులను అడగగా ఫారెస్ట్ వారు మాకు పర్మిషన్ ఇవ్వట్లేదు మేము చెట్లు కొట్టివేయమని చెప్పిన వారు పట్టించుకోవడంలేదని పొంతన లేని సమాధానాలు చెబుతున్నారని మండి పడ్డారు. ఫారెస్ట్ అధికారులు ఎలాంటి రిఫ్రెంన్డ్రేషన్ ఇవ్వలేదని,ప్రజలకు ప్రాణహాని ఉందంటే..పట్టించుకోకుండా ఉంటామని సమాధానం చెప్పడం జరుగుతుందన్నారు. వెంటనే జిల్లా కలెక్టర్ స్పందించి కోనో కార్పస్ చెట్లను తొలగించేందుకు చర్యలు తీసుకొని బెల్లంపల్లి పట్టణ ప్రజల ప్రాణాలు కాపాడాలని ఎంసిపిఐయు పార్టీ డిమాండ్ చేసింది. లేనియెడల ఎంసిపిఐయు పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు.

## స్టాల్స్ కేటాయింపునకు లక్కీడ్రా..




**బెల్లంపల్లి,అక్టోబర్20(సూర్యరేఖ)** బెల్లంపల్లి పట్టణంలోని పురపాలక సంఘం కార్యాలయంలో కొత్త కూరగాయల మార్కెట్ కు సంబంధించిన 108 స్టాల్స్ కేటాయింపు కోసం లక్కీ డ్రా కార్యక్రమం నిర్వహించారు.మున్సిపల్ ఛైర్ పర్సన్ శ్వేత,కమిషనర్ శ్రీనివాసరావు చేతుల మీదుగా లక్కీడ్రా తీసి లబ్ధిదారులను ఎంపిక చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ మాట్లాడుతూ...షాపులు పొందిన వారు మార్కెట్ లోపల అమ్ముకోవాలని,ఎవరైనా రోడ్లమీద, చుట్టుపక్కల ప్రాంతాలలో అమ్మినచో వారికి వెయ్యి రూపాయల జరిమానా విధించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, చైర్ పర్సన్ శ్వేతా శ్రీధర్, కౌన్సిలర్లు,వ్యాపారులు, మున్సిపల్ అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## హమాలీ కార్మికుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వాలు విఫలం..

**ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.బాలరాజు**




**రాజేంద్రనగర్, అక్టోబర్ 20** హమాలీ బ్రతుకులు చాలా దుర్భరమైనవని,వారిని ఆదుకోవడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.బాలరాజు అన్నారు.హమాలి కార్మికులు మూటలు మోస్తూ చాలా బరువులు ఎత్తుతూ నిరంతరం పనిచేసే వీరి బ్రతుకులు చాలా దుర్భరంగా ఉన్నాయని,వీరిని ఆదుకోవడంలో ప్రభుత్వాలు ఘోరంగా విఫలమయ్యాయని వివరించారు. ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో హమాలి కార్మికుల జిల్లా నిర్మాణ కౌన్సిల్ సమావేశం రాజేంద్రనగర్ లోని ఏఆర్ దేవరాజ్ భవన్ లో కే.రామస్వామి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...రాష్ట్రంలో 20 లక్షలకు పైన హమాలీ కార్మికులు పనిచేస్తున్నారని సంఘటిత రంగం, అసంఘటిత రంగంలో వీరు పని చేస్తున్నారని వీరికి ఎలాంటి భద్రత లేదని ఆయన ఆవేదన చెందారు. హమాలీ కార్మికులతో ప్రభుత్వాలు శ్రమ చేయించుకుని ఆర్థిక దోపిడీ చేస్తున్నాయని ఆయన విమర్శించారు.హమాలీ బ్రతుకులు బాగుపడాలంటే సంఘం పెట్టుకొని పోరాడాలని ఆయన అన్నారు. కమ్యూనిస్టులు లేకపోతే ఏఐటీయూసీ సంఘం లేకపోతే హమాలి కార్మికుల బ్రతుకులు మరింత అధ్వాన్నంగా ఉండేవని ఆయన అన్నారు.పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను నరేంద్రమోడీ ప్రభుత్వం తుంగలో తొక్కిందని మండిపడ్డారు. జిల్లావ్యాప్తంగా హమాలీలు అందరూ ఒక్కటిగా ఉండి హక్కుల కోసం నిలబడి పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు మాట్లాడి అనంతరం హమాలి సంఘం నూతన కమిటీని ప్రకటించారు.నూతన కమిటీకి ప్రధాన కార్యదర్శిగా కె.రామస్వామి జిల్లా అధ్యక్షులుగా యాదయ్య,కార్యనిర్వాహక అధ్యక్షునిగా రాజు,ఉప ప్రధాన కార్యదర్శిగా కృష్ణతో పాటు 21 మందితో నూతన కమిటీని పానుగంటి పర్వతాలు ప్రకటించారు.ఈ సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి,వడ్ల సత్యనారాయణ,జిల్లా కార్యవర్గ సభ్యులు సక్రు నాయక్ స్వామి,హమాలి కార్మికులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో రైతులను మోసం చేస్తున్నది కాంగ్రెస్ పార్టీ









**ఫార్మా కంపెనీ రద్దు అని రైతులని మోసం చేసిన కాంగ్రెస్..**
**కామారెడ్డి డిక్లరేషన్ లో ప్రవేశ పెట్టిన రిజర్వేషన్లు అమలు చేయాలి..**
**బీఆర్ఎస్ కార్యకర్తలను వేధిస్తే ఊరుకునేది లేదు..**
**రైతు భరోసా వెంటనే చెల్లించాలి..**
**అవినీతి ప్రభుత్వం గద్దెదిగే వరకు పోరాటం చేస్తాం..**
**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**
**బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు,మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి,ఎమ్మెల్యే పి.సబితా ఇంద్రారెడ్డి**

**ఇబ్రహింపట్నం,అక్టోబర్ 20(సూర్యరేఖ)** రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. అనంతరం ఇబ్రహీంపట్నం మండలం బొంగళూరు ప్రమిద కన్వెన్షన్ హాల్ లో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల దసరా అలయ్ బలయ్ సమ్మేళన కార్యక్రమం బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు,మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్,ఎమ్మెల్యే సబితారెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తెలుగు రాష్ట్రాల్లో అతిపెద్ద పండుగ దసరా పండుగకు బతుకమ్మ చీరలు పంపిణీ లేదు.. రాష్ట్రంలోని రైతులకు ఏకకాలంలో రుణమాఫీ చేస్తామని మోసగించిన కాంగ్రెస్ ప్రభుత్వం.పంటలు వేసిన రైతుకి రైతుభరోసా ఇవ్వకుండా కాలయాపన చేస్తున్న ప్రభుత్వం..రైతుల తరపున పోరాటం చేస్తుంది బీఆర్ఎస్ మాత్రమే.. మిగతా పార్టీలు ఎందుకు ప్రశ్నించడం లేదని వారు ప్రశ్నించారు.రాహుల్ గాంధీ రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చారు..ఇప్పుడు ఏమైందిని వారు ఆరోపించారు. రిజర్వేషన్ కోటలో అవకతవకలు జరుగుతున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదని,పెద్ద పెద్ద నాయకులతోనే కొట్లాడినమని,ఈ చిన్న నాయకులతో కొట్లాడడం మాకు కొత్త కాదన్నారు. వికలాంగులు, వితంతువులకు పింఛన్ పెంచుతామని,అలాగే ఇంట్లో ఇద్దరికీ ఇస్తామని ఇప్పటివరకు దాని గురించి ఊసే లేదని విమర్శించారు. అబద్ధాల హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ చేసిన హామీల ఏంటో బహిరంగంగా చెప్పాలని, ముఖ్యమంత్రి గుంపు మెస్త్రీ అని చూపిన రేవంత్... కూల్చే మెస్త్రి అయ్యిండని విమర్శించారు. రాష్ట్రంలో కేసీఆర్ ను కోరుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రులు,బడులలో కనీస సౌకర్యాలు తీర్చడానికి డబ్బులు లేవు కానీ,మూసి ప్రక్షాళనకు కోట్లు ఖర్చు చేయడం ఏంటని వారు ప్రశ్నించారు.మా ఇండ్లు కూల్చు ...ఒప్పుకుంటాం..కానీ పేదల ఇండ్ల జోలికి వస్తే ఊరుకొం..ఫార్మాసిటీ రద్దని ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం ఫార్మాసిటీలో భూములు కోల్పోయిన రైతులకు భూములు తిరిగి ఇయ్యాలిని, భూ సేకరణ చట్టం ప్రకారం భూమిని తీసుకోవడం జరిగిందన్నారు.కాంగ్రెస్ పార్టీ ప్రజలకు మాయమాటలు చెప్పి అధికారంలోకి రావడం జరిగిందని ఆరోపించారు. రాష్ట్రంలో సకల జనుల ధర్నా చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. రియల్ ఎస్టేట్ పూర్తిగా పడిపోయిందని,కొంగరలోని ఫాక్స్ కన్ కంపెనీకి ముఖ్యమంత్రి హోదాలో వచ్చిన రేవంత్ రెడ్డి ఏమి మాట్లాడకుండా పోయడం ఎందని విమర్శించారు.కంపెనీ తీసుకొచ్చిన ఘనత బీఆర్ఎస్ పార్టీకే దక్కుతుందన్నారు. ఈ రాష్ట్రంలో హైదరాబాద్ ను నాశనం చేయడం జరిగిందని, తిరిగి రాష్ట్రంలో కేసీఆర్, కేటీఆర్ ల నాయకత్వం మళ్లీ కోరుకుంటున్నట్లు తెలిపారు.రాబోవు ఎన్నికల్లో పార్టీని ముందుకు తీసుకురావాలిని పిలుపునిచ్చారు. ఫార్మా కంపెనీలపై కాంగ్రెస్ పార్టీ వైఖరి చెప్పాలని,కంపెనీ ఏర్పాటు చేయకపోతే తీసుకున్న రైతుల భూములను తిరిగి రైతులకే ఇవ్వాలని వారి డిమాండ్ చేశారు.హైదరాబాద్ ను అన్ని విధాలుగా తీర్చి దిద్దిన ఘనత కేసీఆర్ కు దక్కుతుందన్నారు. రాష్ట్రంలో రైతులను మొసంచేస్తున్నది కాంగ్రెస్ పార్టీ, తెలంగాణ రాష్ట్రంలో మరోసారి సకల జనుల ధర్నా చేసే పరిస్థితి నెలకొందని అందరూ సిద్ధంగా ఉండాలని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు క్యామ మల్లేష్,యువనేత మంచి రెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి,మాజీ జిల్లా గ్రంథాలయ చైర్మన్ సత్తు వెంకట రమణారెడ్డి,జిల్లా మాజీ రైతుబంధు అధ్యక్షుడు వంగేటి లక్ష్మారెడ్డి,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వెండి రామబాణం ఊరేగింపు..







**రామయంపేట,అక్టోబర్20(సూర్యరేఖ)** అయోధ్య భాగ్యనగర సీతారామ సేవా సమితి ఆధ్వర్యంలో 13 కిలోల వెండి,కిలో బంగారంతో తయారుచేసిన అయోధ్యలోని కోదండరామునికి అందజేసే ధనస్సును ట్రస్టీ సభ్యుడు మద్దూరి వెంకట శ్రీనివాసరావు ఆధ్వర్యంలో రామాయం పేటకు తీసుకువచ్చారు.రామయంపేటలోని భక్తులకు దర్శనార్థం అవకాశం కల్పించేందుకు స్థానిక మహంకాళి దేవాలయం నుండి శ్రీరామచంద్ర దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం వాసవి మాత దేవాలయం వరకు భారీ ఊరేగింపు నిర్వహించారు.అక్కడ పూజారి ట్రస్ట్ సభ్యుడు మద్దూరి వెంకట శ్రీనివాసరావుకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.జై శ్రీరామ్ నినాదాలతో రామాయంపేట మారుమ్రోగి పోయింది, అనంతరం అయోధ్య భాగ్యనగర సీతారామ సేవాసమితి ట్రస్టీ మద్దూరి వెంకట శ్రీనివాసరావు మాట్లాడుతూ...వచ్చే సంవత్సరం అయోధ్యలో ప్రతిష్ఠించే రామ మందిరంలో అయోధ్య రాములవారికి అందించేందుకు ధనస్సును ప్రస్తి స్థాపించిన చల్ల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కిలో బంగారం 13 కిలోల వెండితో తయారుచేసిన ధనస్సును అందించడం జరుగుతుందని భక్తుల దర్శనార్థం రామాయంపేటకు తీసుకురావడం జరిగిందని ఆయన తెలిపారు.అనంతరం ధనసుకు ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో రామాయంపేట ఎన్ని శెట్టి అశోక్,తోట శ్రీధర్,రాజేందర్, ప్రజలతో పాటు పరిసర ప్రాంత ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## గ్రంథాలయాలను అభివృద్ధి చేస్తాం..

**జిల్లా గ్రంథాలయ చైర్మన్‌గా మద్ది చంద్రకాంత్ రెడ్డి ప్రమాణస్వీకారం**
**మంత్రి జూపల్లి కృష్ణారావు**



**కామారెడ్డి,అక్టోబర్ 20** జిల్లా కేంద్రాల్లోని గ్రంథాలయాలను అభివృద్ధి చేస్తామని ఆబ్కారీ, పర్యాటకశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు.కామారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా మద్ది చంద్రకాంత్ రెడ్డి ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈ ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో ముఖ్యతిధిగా జిల్లా ఇంచార్జి, ఆబ్కారీ,పర్యటన శాఖ మంత్రి జూపల్లి కృష్ణరావు,ప్రభుత్వం సలహాదారులు షబ్బీర్ అలీ, ఎంపీ సురేష్ కుమార్ షేట్కార్ హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం బడుగు బలహీన వర్గాలకు అన్ని రంగాలలో ప్రాధాన్యం కల్పిస్తుందని అన్నారు. ప్రజా పాలన కార్యక్రమం చేపట్టి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడం జరుగుతుందని, ఎన్నికలలో ఇచ్చిన అన్ని గ్యారెంటీలను అమలు పరచడం జరుగుతుందని తెలిపారు.ఇప్పటికే రాష్ట్ర మహిళలు ఉచితంగా బస్సు ప్రయాణం చేస్తున్నారని అన్నారు. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు,10 లక్షల వరకు ఆరోగ్య భీమా అందించడం జరుగుతుందని,రాబోవు రోజులలో జిల్లాలో లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లను అందించేందుకు కృషి చేయడం జరుగుతుందని వెల్లడించారు.కొత్త రేషన్ కార్డులు కూడా అందించేందుకు చర్యలు చేపట్టడం జరుగుతుందని,ఇచ్చిన హామీ ప్రకారం ఇప్పటికే రైతన్నలకు రెండు లక్షల రుణమాఫీ చేయడం జరిగిందని,రెండు లక్షల పైన రుణమున్న వారికి కూడా రుణమాఫీ సౌకర్యం కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కైలాష్ శ్రీనివాస్,మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి,సుభాష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## దేశంలోనే అతిపెద్ద పార్టీగా బీజేపీ..

**తుది దశకు చేరుకున్న బీజేపీ రెండవ దశ సభ్యత్వ నమోదు కార్యక్రమం..**
**ప్రతి ఇంటికి తిరిగి బీజేపీ సభ్యత్వం చేయించాలి..**
**100 మంది ప్రాథమిక సభ్యత్వం చేస్తేనే క్రియాశీల సభ్యత్వానికి అర్హులు..**
**బూత్ కి 100 చొప్పున సభ్యత్వం తప్పనిసరి..**
**కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకటరమణ రెడ్డి**




**కామారెడ్డి,అక్టోబర్ 20** రానున్న రోజుల్లో దేశంలోనే అతిపెద్ద పార్టీగా భారతీయ జనతా పార్టీ అవతరించబోతుందని కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకటరమణరెడ్డి అన్నారు.కామారెడ్డి జిల్లా కార్యాలయంలో ఆదివారం అసెంబ్లీ నియోజకవర్గ ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకటరమణరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణరెడ్డి మాట్లాడుతూ...గత నెల నరేంద్ర మోదిచే ప్రారంభించిన బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం రెండవ దశకి పూర్తి కావస్తుందని,కావున బీజేపీ కార్యకర్త ప్రతి ఇంటికి తిరిగి బీజేపీ సభ్యత్వం చేయించాలని అన్నారు.100 మంది ప్రాథమిక సభ్యత్వం చేస్తేనే క్రియాశీల సభ్యత్వానికి అర్హులు అని కావున పార్టీ భాద్యతలు అన్న ప్రతి ఒక్కరూ 100 మందిచే సభ్యత్వం చేయించాలన్నారు.కేంద్ర ప్రభుత్వ పథకాలు, నరేంద్ర మోదీ సుపరిపాలన ప్రజలకు వివరించి జాతీయ భావాలు కలిగిన ప్రతి ఒక్కరితో సభ్యత్వం చేయించాలని,బూత్ కి 100 చొప్పున సభ్యత్వం తప్పనిసరి చేయించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నరేందర్ రెడ్డి,అసెంబ్లీ కన్వీనర్ కుంటా లక్ష్మారెడ్డి,కౌన్సిలర్ శ్రీనివాస్,మండల అధ్యక్షులు భరత్, శ్రీధర్, రమేష్, రంజిత్,సురేష్,అనిల్, నాయకులు ఆనందరావు,రవీందర్,రఘు,రజినీ కాంత్,బూత్ స్థాయి నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ సభ్యత్వ నమోదుకు ప్రజల నుంచి విశేష స్పందన

**డాక్టర్ ప్రేమ్ రాజ్ యాదవ్**



**రాజేంద్రనగర్,అక్టోబర్ 20** బీజేపీ సభ్యత్వ నమోదుకు ప్రజల నుంచి విశేష స్పందన వస్తుందని డాక్టర్ ప్రేమ్ రాజ్ యాదవ్ అన్నారు.రాజేంద్రనగర్ ఉప్పర్‌పల్లి సన్‌రైజ్ విల్లాస్ పోలింగ్ బూత్ నంబర్ 187 లో బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఒక్క ఇంటిలోనే లలిత్ అగ్రవాల్ వాళ్ల కుటుంబ సభ్యులను 14 మందిని మెంబర్షిప్ చేయించడం సంతోషంగా ఉందన్నారు.బీజేపీ పట్ల నరేంద్ర మోడీ పట్ల ఎంతో మంది ఆకర్షితులై సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారన్నారు.ఇళ్లల్లోకి పిలిచి సభ్యత్వ నమోదు చేసుకుంటున్నారని హర్షం వ్యక్తం చేశారు.తెలంగాణలో 50 లక్షల సభ్యత్వం చేయాల్సిన దిశగా కార్యకర్తలు అందరూ ముందుకు రావాలని అన్నారు.రాజేంద్రనగర్ అసెంబ్లీలో ఒక్క లక్ష 18 వేల సభ్యత్వ నమోదు చేయాలని కోరారు. ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో వై.శ్రీధర్, రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లేష్ యాదవ్, రాజేంద్రనగర్ అసెంబ్లీ కన్వీనర్ బొక్క బాల్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి,పవన్ కుమార్,కరుణాకర్ గౌడ్,రాజ్ పాల్ రెడ్డి,రాజు,బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీజేపీ సభ్యత్వానికి ప్రతి కార్యకర్త శ్రమించాలి





**రాజేంద్రనగర్ అసెంబ్లీ కన్వీనర్ పొన్నముని మల్లేష్ యాదవ్**

**రాజేంద్రనగర్,అక్టోబర్ 20** రాజేంద్రనగర్ నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ బలోపేతానికి ప్రతి నాయకుడు, కార్యకర్త శ్రమించాలని రాజేంద్రనగర్ అసెంబ్లీ కన్వీనర్ పొన్నముని మల్లేష్ యాదవ్ అన్నారు.ఆదివారం ప్రేమావతి పేట్ బూత్ నెంబర్ 321, 323 బూతులలో ఇంటింటికి తిరిగి బీజేపీ సభ్యత్వం చేయించారు.ఈ సందర్భంగా పొన్నముని మల్లేష్ యాదవ్ మాట్లాడుతూ. బీజేపీని ప్రజలు విశ్వసిస్తు న్నారని తెలిపారు.ప్రజల సమస్యల పరిష్కారానికి బీజేపీ పార్టీ తరపున పని చేయాలని సూచించారు.ప్రతి బూతులో 200 కు తగ్గకుండా సభ్యత్వం చేయించడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. అసెంబ్లీ మొత్తంలో లక్ష మంది సభ్యత్వం చేయించడం లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ప్రపంచంలోనే అతి పెద్ద పార్టీ అయిన బిజెపిలో చేరడానికి ప్రజలు పెద్ద ఎత్తున ఎదురుచూస్తున్నారని అన్నారు.మోదీ పాలనలో ప్రజలు ఆత్మవిశ్వాసంతో జీవిస్తున్నా రని, యువత మోదీ సిద్ధాంతాలకు ఆకర్షితులవుతున్నారని అన్నారు.ప్రజలు బిజెపి పట్ల విశ్వాసంతో ఉన్నారని,అందుకే స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నారని, నూతన సభ్యత్వాలు పెద్ద మొత్తంలో జరుగుతున్నా యన్నారు. ప్రపంచంలోనే అతి పెద్ద పార్టీ అయిన బిజెపిలో చేరడానికి ప్రజలు పెద్ద ఎత్తున ఎదురుచూస్తున్నారని అన్నారు.మోదీ పాలనలో ప్రజలు ఆత్మవిశ్వాసంతో జీవిస్తున్నా రని, యువత మోదీ సిద్ధాంతాల కు ఆకర్షితులవుతున్నారని అన్నారు.ప్రజలు బిజెపి పట్ల విశ్వాసంతో ఉన్నారని,అందుకే స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నారని,నూతన సభ్యత్వాలు పెద్ద మొత్తంలో జరుగుతు న్నాయన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ మోర్చా కార్యవర్గ సభ్యులు ఎడ్లకాడి రవి,యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# దేశ సేవలో తరిస్తున్న బిజెపి కుటుంబంలో భాగస్వాములు కావాలి..





**సభ్యత్వ నమోదుకు ప్రజల నుంచి విశేష స్పందన..**

**కంటెస్టెడ్ ఎమ్మెల్యే తోకల శ్రీనివాస్‌రెడ్డి**


**రాజేంద్రనగర్,అక్టోబర్ 20** రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలో భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన వస్తుందని నియోజకవర్గం కంటెస్టెంట్ ఎమ్మెల్యే,మైలార్ దేవులపల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు.ఆదివారం కాటేదాన్ లోని బీజేపీ పార్టీ కార్యాలయంలో డివిజన్ అధ్యక్షుడు అడికె జనార్ధన్ ఆధ్వర్యంలో నిర్వహించిన బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో బూత్ కో-ఆర్డినేటర్ల సమీక్ష సమావేశంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా తోకల శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ...మోదీ నాయకత్వంలో సబ్ కా సాత్,సబ్ కా వికాస్ సిద్ధాంతంతో బీజేపీ ముందుకు వెళ్తోందని తెలిపారు.దేశ సేవలో తరిస్తున్న బిజెపి కుటుంబంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.పార్టీ క్యాడర్ కు దిశా నిర్దేశం చేశారు.ప్రతి ఒక్కరూ తప్పకుండా డివిజన్ లోని ప్రతి బూత్ లో 400 మంది చొప్పున డివిజన్ వ్యాప్తంగా 20 వేల సభ్యత్వాన్ని టార్గెట్ చేయాలన్నారు.బీజేపీ పార్టీలో చేరడానికి యువత సిద్ధంగా ఉందన్నారు.డివిజన్లో గత అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ పార్టీని ఆదరించి మంచి మెజారిటీని అందించారని గుర్తు చేశారు.ఈ స్ఫూర్తితో సభ్యత్వ నమోదును మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రవేశపెట్టిన పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరే విధంగా ప్రతి కార్యకర్త కష్టపడి పని చేయాలన్నారు. స్థానిక సంస్థలు ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు కృషి చేయాలన్నారు. పార్టీ బలపడి స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్నీ సీట్లను కైవసం చేసుకుంటుందని వివరించారు.బాగా పని చేసిన కార్యకర్తలను పార్టీ గుర్తించి,వారికి పార్టీలో సముచిత స్థానం కల్పిస్తుందని చెప్పారు.బూత్ అధ్యక్షుడు కావాలన్న ఆ బూత్‌లో ఎక్కువ మందితో సభ్యత్వం చేయించాలన్నారు. మోదీ నేతృత్వంలో భారతదేశం అతి పెద్ద ఐదోవ ఆర్థిక శక్తిగా ఎదిగిందని వెల్లడించారు.పేదల కోసం అనేక సంక్షేమ పథకాలు తీసుకొచ్చి అమలు చేయగలుగుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జోగి రవి, రావుల భాస్కర్,సురేందర్ రెడ్డి, సంతూగౌడ్, నర్సిరెడ్డి, ఉడుత లక్ష్మీ,గుంటి జనార్ధన్ రెడ్డి, రామారావు,బూత్ కో-ఆర్డినేటర్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రైతు భరోసాతో పాటు ఇచ్చిన ప్రతి హామీలు అమలు చేయాలి..

**ప్రధాన ప్రతిపక్షంగా ప్రజలతరుపున పోరాడుతాం..**

**బీఆర్ఎస్ మండల అధ్యక్షులు వీరప్ప,బీఆర్ఎస్ జిల్లా యువత కార్యదర్శి నాయికోటి భాస్కర్**





**టేక్మాల్,అక్టోబర్ 20(సూర్యరేఖ)** ఈ వర్షాకాలానికి రైతు భరోసా లేదని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరికి నిరసనగా టేక్మాల్ మండల కేంద్రంలోని జయశంకర్ సార్ కూడలి వద్ద బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ఎత్తున ధర్నా కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు భక్తుల వీరప్ప,జిల్లా యువత కార్యదర్శి నాయికోటి భాస్కర్ మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం రైతులకు చేస్తున్న వరుస ద్రోహాలను ఎండగట్టారు.వానాకాలం రైతు భరోసాను ఎగ్గొటడం ద్వారా రాష్ట్ర రైతాంగాన్ని మోసం చేశారన్నారు. స్వయంగా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు ఈ మేరకు ప్రకటన చేయడం దారుణమన్నారు.కాంగ్రెస్ అధికారంలోకి వస్తే కేసీఆర్ చెప్పినట్లే రైతుబంధుకు రాం రాం చెప్పేశారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను పచ్చి దగా చేస్తోందని, రైతు భరోసా విధి విధానాల పేరుతో మొత్తం రైతుబంధును శాశ్వతంగా ఎత్తగొట్టే ప్రయత్నం చేస్తున్నారన్నారు.అందులో భాగంగానే ఈ ఏడాది వర్షాకాలం పంటకు రైతు భరోసా ఎగ్గొట్టారని వాపోయారు. రుణమాఫీ, సన్నవడ్లకు 500 అదనపు మద్దతు ధర,రైతు భరోసా, రైతుకూలీలు,కౌలు రౌతులకు ఆర్థిక సాయం ఇలా అన్ని ఎగగొట్టేందుకే కాంగ్రెస్ యోచిస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మోసాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు వివరించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కేసీఆర్ రైతులను కడుపులో పెట్టుకొని చూసుకుంటే, అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల కంట నీరు తెప్పిస్తుందన్నారు.రేవంత్ సర్కార్ తప్పుడు హామీలతో అధికారంలో వచ్చిందని, రైతులకు కొత్త పథకాలు ఇవ్వాల్సింది పోయి ఉన్న పథకాలు ఊడగొడుతున్నారు. అధికారంలోకి రావడానికి రైతన్నలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా నెరవేర్చకుండా మోసం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ పైన ప్రధాన ప్రతిపక్షంగా నిరంతరం ఒత్తిడి తీసుకు వస్తూనే ఉంటామన్నారు.రైతన్నలకు రైతు భరోసా సహా,ఇచ్చిన ప్రతి ఒక్క హామీ అమలు చేసేదాకా ప్రజా క్షేత్రంలో కాంగ్రెస్ వెంట బీఆర్ఎస్ పోరాడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ లు కమ్మరి సిద్దయ్య,సురేందర్రెడ్డి,ఫేస్ డైరెక్టర్ సాదు కిషన్, నాయకులు చింత రవి,బోయిని నారాయణ,డాక్టర్ సాయి, గోవింద చారి,రమేష్ నాయక్,కొండి మహేందర్, దుర్గేష్, మల్లేశం, సాయిబాబా, యాదయ్య, సాయిలు, జయ వర్ధన్, రాజు, కిష్టయ్య,పాపురెడ్డి,రామారావు,హనుమ గౌడ్, రమేష్, మల్లేష్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

**మండల అధ్యక్షుడు వీరప్పను ప్రశంసించిన మాజీ మంత్రి హరీష్ రావు..**

టేక్మాల్ మండలంలో బీఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన కార్యక్రమం విజయవంతమైంది.పెద్ద సంఖ్య లో పార్టీ శ్రేణులు, కార్యకర్తలు,రైతులు హాజరై నిరసన కార్యక్ర మాన్ని నిర్వహించారు.ఈ నిరసన కార్యక్రమం విజయవంతం కావడం పట్ల మండల పార్టీ అధ్యక్షుడు భక్తుల వీరప్పను మాజీ మంత్రి హరీష్ రావు,మాజీ ఎమ్మెల్యే క్రాంతికిరణ్ ప్రశంసించారు. అధికారంలో ఉన్నా,లేకున్నా ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడే తత్వం బీఆర్ఎస్ శ్రేణులకు ఉందని,పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాన్ని నిర్వహించిన పార్టీ కార్యకర్తలు,మండల పార్టీ అధ్యక్షులను అభినందించారు.

## రాజేంద్రనగర్ సర్కిల్ డీసీ కె.రవికుమార్ ని సన్మానించిన యాక్ట్ నౌ వాలంటీర్ ఆర్గనైజేషన్










**రాజేంద్రనగర్,అక్టోబర్ 20** మాదాపూర్‌లోని హై - టెక్స్‌లో యాక్ట్ నౌ వాలంటీర్ ఆర్గనైజేషన్ ద్వారా అత్యుత్తమ సామాజిక సేవకు గానూ రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కె. రవికుమార్‌ను సన్మానించారు. అనంతరం ఆసుపత్రి డాక్టర్ ప్రవీణ్ కుమార్ దివ్యాంగులకు చక్రాల కుర్చీలు పంపిణీ చేశారు.అనంతరం డిప్యూటీ కమిషనర్ కె. రవికుమార్ మాట్లాడుతూ...యాక్ట్ నౌ వాలంటీర్‌ల ఆర్గనైజేషన్ ఉత్తమ సామాజిక సేవలు అందించిన వారిని గుర్తించి ప్రోత్సహించడం సంతోషకరమైన విషయమని అన్నారు.

## గ్యాంగ్ స్టార్ పోస్టర్ రిలీజ్..

**రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కొంతం యాదిరెడ్డి**



**తుర్కయంజాల్,అక్టోబర్20(సూర్యరేఖ)** మున్సిపాలిటీ పరిధిలోని నందిని రెస్టారెంట్ లో ఆదివారం గ్యాంగ్ స్టార్ పోస్టర్ రిలీజ్ చేయడం జరిగింది.సెప్టెంబర్ 25వ తేదీన గ్యాంగ్ స్టార్ మూవీ విడుదల అవుతున్న సందర్భంగా రంగారెడ్డి జిల్లా ఉద్యమకారుల ఫోరం అధ్యక్షులు కొంతం యాదిరెడ్డి ఉపాధ్యక్షులు జనగా విష్ణువర్ధన్ రెడ్డి,రాష్ట్ర ఆర్గనైజర్ నరేందర్ గౌడ్,నక్క జంగయ్య, నేనావత్ పండు, రాథోడ్ అలియాస్ బిల్లా నాయక్,సునీల్ నాయక్, లోకేష్ నాయక్,తదితరులు పాల్గొన్నారు.

## రెడ్డి యువజన సంఘం మిత్రుల ఆత్మీయ సమ్మేళనం..



**నిజాంపేట,అక్టోబర్20(సూర్యరేఖ)** దేవి శరన్నవరాత్రులు ఉత్సవాలు ముగించుకుని నిజాంపేట మండల పరిధిలోని కల్వకుంట గ్రామంలో ఆదివారం రెడ్డి యువజన సంఘం మిత్రుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని చేపట్టారు.రెడ్డి యువజన సంఘ సభ్యు లందరూ కలిసి కల్వకుంట గ్రామ అభివృద్ధికి తోడ్పడుతామన్నారు.ఈ కార్యక్రమంలో రెడ్డి యువజన సంఘం నాయకులు కాసర్ల శ్రీనివాస్ రెడ్డి,శ్యామ్ రెడ్డి,తమన్న గారి జైపాల్ రెడ్డి,మైపాల్ రెడ్డి, రవీందర్ రెడ్డి,తిరుపతిరెడ్డి,శ్రీనివాస్ రెడ్డి, బాల్రెడ్డి,కృష్ణారెడ్డి,కోమల్ల ప్రవీణ్ రెడ్డి,రాజిరెడ్డి,వికాస్ రెడ్డి,రంజిత్ రెడ్డి,వెంకట్ రెడ్డి,పేరడీ నిఖిల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## అ'పూర్వ' సమ్మేళనం...వెల్లివిరిసిన ఆనందం..!!

**ఘనంగా ఎల్లకొండ 2001-02 టెన్త్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం..**

**విద్యార్థుల ఉన్నతే గురువులకు ఆనందం..**

**పూర్వ విద్యార్థులకు సూచించిన ఆనాటి ఉపాధ్యాయులు.**



**శంకర్ పల్లి,అక్టోబర్ 20(సూర్యరేఖ)** ఎక్కడో పుట్టి..ఎక్కడో పెరిగి చిన్ననాటి నుండి ఒకే విద్య సంస్థలో చదివిన పూర్వ విద్యార్థులు 22 సంవత్సరాల తర్వాత ఆత్మీయ వేదికపై కలుసుకున్నారు.ఈ సందర్భంగా గురువారం త్రిపుర రిసార్ట్ లో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో ఎల్లకొండ ఉన్నత పాఠశాలలో 2001-02 జ్ఞాపకాలను అప్పటి టెన్త్ క్లాస్‌లో వీరు చేసిన అల్లరి చేష్టలను,ఉపాధ్యాయులతో కలసి,అప్పటి ఆట, పాటలను వారు గుర్తు చేసుకుంటూ ఆనందోత్సవాలతో గడిపారు.ఎన్నో సంవత్సరాల తర్వాత ఒకరితో ఒకరు చిన్ననాటి స్నేహితులను కలుసుకోవడం ఎంతో ఆనందంగా ఉందని వారు ఆలింగనం చేసుకుంటూ యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా తమకు పాఠాలు నేర్పిన ఆనాటి ఉపాధ్యాయులను పూర్వ విద్యార్థులు మేళ,తాళాలు, చప్పుళ్లతో సాంప్రదాయ పద్ధతిలో సభా స్థలానికి ఆహ్వానించి ఉపాధ్యాయులకు పుష్ప గుచ్చాలు అందజేస్తూ వేదిక పైకి పిలిచి శాలువాలతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమాని ఉద్దేశించి ఉపాధ్యాయులు మాట్లాడుతూ...ప్రస్తుత సమాజంలో నైతిక విలువలు,సమాజ అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు.తమ పిల్లల చదువుపై ఒత్తిడీ చేపట్టవద్దని అభిప్రాయం మేరకే ముందుకు సాగితే విజయం తథ్యమని చెప్పారు. వివిధ స్థాయిల్లో అందరూ పనిచేస్తున్నప్పటికీ 22 సంవత్సరాల తర్వాత ఒకే చోట కలుసు కోవడం శుభపరిణామం అని అన్నారు.విద్యార్థులందరూ ఒక చారిటీని ఏర్పాటు చేసు కొని సమాజసేవగా సహాయం తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయు లు రమణకుమారి, అంజయ్య, హిమామ్, రామకృష్ణారెడ్డి, రాజు, ప్రతాప్, మనోహర్, బా ల కుమార్,వెంకటేశ్వర్లు, మల్లికార్జున్,ఆనాటి పూర్వ విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

# ఓటు బ్యాంకు పెంచుకోవడానికి బీఆర్ఎస్ ధర్నాలు..

**ఎంపీ ఎలక్షన్లలో 20 శాతం ఓట్లు లేని బీఆర్ఎస్ ధర్నాలు ఎందుకు..**
**కాంగ్రెస్ పార్టీ తలుచుకుంటే ఇప్పుడున్న ఎమ్మెల్యేలు 50 శాతం కాంగ్రెస్ గూటికి..**
**రామాయంపేటలో బస్సు డిపో కోసం ఉన్న స్థలాన్ని కేటాయించాలి..**
**దీని కొరకు ఎమ్మెల్యే రోహిత్ రావు వద్దకు వెళ్తున్నాం..**
**బస్ డిపో శాటిలైట్ బస్టాండ్ ఏర్పాటుకు అనుమతులు తెస్తాం..**
**ప్రజల పక్షపాతి కాంగ్రెస్ పార్టీ అని 24 కోట్లు పంచడం జరిగింది..**
**9 కోట్లు రిజర్వులో ఉన్నాయి..రైతులకు న్యాయం చేసే వరకు పోరాటం చేస్తాం..**



**రామయంపేట, అక్టోబర్ 20 (సూర్యరేఖ)** రామాయంపేట పట్టణంలో టిపిసిసి అధికార ప్రతినిధి పల్లె రామచంద్రంగౌడ్ స్వగృహంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...రాష్ట్ర వ్యాప్తంగా నిరసన తెలిపిన బీఆర్ఎస్ పార్టీ నాయకులకు నిరసనలు తెలపడానికి ఎలాంటి నైతిక హక్కు లేదన్నారు.బీఆర్ఎస్ పార్టీ గత పది సంవత్సరాలు చేయని అభివృద్ధి పనులు కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి చేసి చూపిస్తుందన్నారు.బీఆర్ఎస్,బిజెపి పార్టీలు ఉనికిని కాపాడుకునేందుకే గత ఎంపీ ఎన్నికల్లో 40 శాతం ఓట్లు తెచ్చుకోవడానికి మెజార్టీ కొరకు పోటీ పడ్డాయన్నారు. నిజానికి కాంగ్రెస్ పార్టీ రైతులకు పక్షపాతి కాంగ్రెస్ అంటేనే రైతుల పక్షంగా నిలుస్తుందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం 22 వేల కోట్ల రూపాయలు రుణమాఫీ కోసం అమలు చేయడం జరిగిందన్నారు.మిగిలిన 9 వేల కోట్ల రూపాయలు కూడా అడ్వాన్స్ గానే రైతుల కోసం ఉన్నాయన్నారు. 22 వేల కోట్ల రూపాయలు రైతులకు రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదే అన్నారు.నిజానికి రైతులకు రైతుబంధు ఇవ్వవలసి ఉందన్నారు.కాని గత ప్రభుత్వం చేసిన అప్పులు ఎన్నో లోటు బడ్జెట్ గా చేసింది.దాన్ని 100 శాతం పూడ్చి నెరవేరిచే దిశగా రైతులకు న్యాయం చేస్తామన్నారు.గత ఎన్నికల్లోనే బీఆర్ఎస్ పార్టీ పూర్తిగా భూస్థాపితం అయిందన్నారు.రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ బిజెపి పార్టీలు కలిసి పనిచేసిన కాంగ్రెస్ పార్టీని ఏం చేయలేవని,భవిష్యత్తు అంతా కాంగ్రెస్ దే అన్నారు. అదేవిధంగా నిరుద్యోగులకు 50వేల ఉద్యోగాలు కాంగ్రెస్ ప్రభుత్వమే ఇచ్చిందన్నారు.అలాగే నిరుద్యోగులకు గ్రూపు వన్ ఎగ్జామ్ నిర్వహించి కాంగ్రెస్ పార్టీ తరఫున నిరుద్యోగులకు న్యాయం చేస్తామని అన్నారు.రాష్ట్రవ్యాప్తంగా జరిగిన నిరసన కార్యక్రమాల్లో నాయకులు తప్ప రైతులు ఎవరూ లేరని ఆయన అన్నారు.అలాగే రామాయంపేటలో ఆర్టీసీ బస్టాండ్ కొరకు గత 20 సంవత్సరాల క్రితంమే భూమి పూజ చేయడం జరిగిందన్నారు.శాటిలైట్ ఎక్స్ప్రెస్ బస్టాండ్ ఏర్పాటు కొరకు ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావుకు వినతిపత్రాన్ని అందజేశామని తెలిపారు.శాటిలైట్ బస్టాండ్ అంటే బస్సులు ఎక్కడినుండి ఎక్కడి వరకు వస్తున్నాయని బస్టాండ్లో స్క్రోలింగ్ లో ప్రయాణికులు తెలుసుకోవచ్చని ఆయన అన్నారు. దాంతోపాటు ఎక్స్ప్రెస్ బస్ స్టాప్ కూడా బైపాస్ రోడ్ లో ఏర్పాటు చేయడానికి పూనుకున్నామన్నారు.ఈ విషయంలో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి,ఎమ్మెల్యేకు కూడా విన్నవించినట్లు తెలిపారు.రామయంపేట ప్రాంతంలో శాటిలైట్ ఎక్స్ప్రెస్ బస్టాండ్ కొరకు తాము కృషి చేస్తున్నట్లు ఆయన తెలియపరచారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి పల్లె రామచంద్రం గౌడ్,టిపిసి జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు జహీరుద్దీన్,కోనాపూర్ సొసైటీ డైరెక్టర్ మామిడి సిద్ధ రాములు,ఓబిసి సెల్ జిల్లా కన్వీనర్ విప్లవ కుమార్, ఎస్సీ సెల్ మండల కన్వీనర్ బైరం శంకర్,ఎస్సీ సెల్ టౌన్ ప్రెసిడెంట్ బోట్ల బాబు,ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు బైరంకుమార్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,బిక్షపతి పుట్టి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఓపెన్ జిమ్ పరికరాలను ప్రారంభించిన దాతలు.







**నిజాంపేట,అక్టోబర్20(సూర్యరేఖ)** మండల కేంద్రంలో ఆదివారం ఆరోగ్యమే మహాభాగ్యం వాకర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ ను దాతల సహకారంతో ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కంఠరెడ్డి తిరుపతిరెడ్డి,స్థానిక ఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి,హాజరయ్యారై జ్యోతి ప్రజ్వలన చేసి ఓపెన్ జిమ్ ను ప్రారంభిచారు.అనంతరం జిమ్ పరికరాలకు సహకరించిన దాతలను సన్మానించి మెమొంటోస్ లను అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ఆరోగ్యవంతమైన జీవితానికి వ్యాయామం వాకింగ్,యోగ,కరాటే, సైకిలింగ్, ఎంతో దోదపడతాయని తెలిపారు.గ్రామస్తులందరూ ఆరోగ్యవంతులుగా ఉండాలని ఉద్దేశంతో ఓపెన్ జిమ్ ను ప్రారంభించడం జరిగిందన్నారు.ఆరోగ్యమే మహాభాగ్యం వాకర్ అసోసియేషన్ సభ్యులను అభినందించారు.మిమ్మల్ని చూసి వేరే గ్రామాల యువకులు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. అదేవిధంగా ప్రతి గ్రామంలో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేసుకుంటే తన వంతు సహాయ సహకారాలు అందిస్తామని కంఠరెడ్డి తిరుపతిరెడ్డి అన్నారు.ప్రతి ఒక్కరూ తమ తమ ఆరోగ్యాలను కాపాడుకునే విధంగా ఈ వ్యాయామ పరికరాలను ఉపయోగించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆరోగ్యమే మహాభాగ్యం వాకర్ అసోసియేషన్ టీం సభ్యులు జిపి స్వామి,తిరుపతి గౌడ్,వినయ్ గౌడ్,బట్ట మహేష్, సిద్ధరాంరెడ్డి,తిరుపతి,వివిధ పార్టీల నాయకులు, గ్రామస్తులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్‌లో ఎన్నికల సందడి




**కరీంనగర్ :** తెలంగాణలో మరో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నిక రాబోతుంది. కరీంనగర్, మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎలక్షన్‌కు త్వరలోనే నోటిఫికేషన్ రాబోతుంది. అయితే ఇప్పటికే పార్టీలు, పలువురు ఆశావహులు ప్రచారంలో బిజీగా ఉన్నారు. బీఆర్ఎస్ మాత్రం కరీంనగర్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ సీటులో పోటీపై డైలమాలో ఉన్నట్లు తెలుస్తోంది.లోక్‌సభ ఎన్నికల్లో ఓటమి..వరంగల్ గ్రాడ్యుయేట్ బైపోల్‌లో ఓటమి తర్వాత పరిస్థితుల నేపథ్యంలో పోటీ చేయాలా వద్దా అని ఆలోచిస్తున్నట్లు టాక్. పోటీ చేస్తే ఎలా ఉంటుంది.? గెలుపు అవకాశాలు ఉన్నాయా.? ఓడితే పార్టీపై ఎలాంటి ప్రభావం ఉంటుందనే దానిపై పక్కాగా సర్వేలు చేస్తోందట.ఎమ్మెల్సీ బరిలో నిలవకపోతేనే బెటరనే భావనలో గులాబీ పెద్దలు ఉన్నట్లు టాక్. ఆశావహులు మాత్రం పోటీ చేస్తేనే సత్తా చాటుకోవచ్చని..మొదటి నుంచి కారు పార్టీకి కలిసి వచ్చిన కరీంనగర్ స్థానంలో మళ్లీ పాగా వేయడం ద్వారా పూర్వవైభవం తెచ్చుకోవచ్చని పార్టీ పెద్దలను కోరుతున్నారట. ఎవరెన్ని చెప్పినా గులాబీబాస్ కేసీఆర్ మదిలో ఏం ఉందన్నది మాత్రం అంతుచిక్కడం లేదంటున్నారు.అధికార కాంగ్రెస్ పార్టీతో పాటు, బీజేపీ బలమైన అభ్యర్థులను బరిలో దించేందుకు రెడీ అవుతున్నాయి. గతంలో ఈ ఎమ్మెల్సీ స్థానంలో బీఆర్ఎస్ అభ్యర్థులు వరుసపెట్టి గెలిచారు. నారదాసు లక్ష్మణ్, స్వామిగౌడ్..ఇలా వరుసగా బీఆర్ఎస్ అభ్యర్థులే గెలుస్తూ వచ్చారు. అయితే తెలంగాణ ఆవిర్భావం తర్వాత జరిగిన ఎన్నికల్లో మాత్రం కారు పార్టీ అధికారికంగా అభ్యర్థిని బరిలో దింపలేదు. స్వతంత్ర అభ్యర్థి, ఉద్యోగ సంఘం నేత చంద్రశేఖర్‌గౌడ్‌కు మద్దతు తెలిపింది.ఆ ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి జీవన్‌రెడ్డి గెలిచారు. అలా బీఆర్ఎస్ కంచుకోటను కైవసం చేసుకున్న కాంగ్రెస్.. ఈసారి ఎలాగైన సిట్టింగ్ స్థానాన్ని తిరిగి దక్కించుకోవాలని పావులు కదుపుతోంది. ఇక కేంద్రమంత్రి సంజయ్‌తో పాటు ముగ్గురు ఎంపీలు రఘునందన్‌రావు, అరవింద్, నగేష్‌లతో పాటు ఏడుగురు ఎమ్మెల్యేలు ఉన్న పట్టభద్రుల నియోజకవర్గాన్ని ఎలాగైనా గెలిచి తీరాలని బీజేపీ వ్యూహ రచన చేస్తోంది.అసెంబ్లీ ఎన్నికల్లో అధికారం కోల్పోయిన బీఆర్ఎస్.. పార్లమెంట్ ఎన్నికల్లో బోణీనే కొట్టలేదు. ఇక వరంగల్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో గట్టి పోటీ ఇచ్చినా గెలువ లేకపోయింది. దీంతో కరీంనగర్ గ్రాడ్యుయేట్ ఎన్నిక బీఆర్ఎస్‌కు సవాల్‌గా మారింది. దీని పరిధిలోనే మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావుల నియోజకర్గాలు కూడా ఉన్నాయి.ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేసి గెలిస్తే పార్టీ బలోపేతానికి దోహద పడుతుందని కొందరు నేతలు అంటున్నారు. కానీ మరోసారి ఓటమి పాలైతే పార్టీ జనాల్లో పలుచనపడే అవకాశం ఉందన్న చర్చ ఉంది. ఇప్పుడున్న పరిస్థితుల్లో సాహసం చేయడం ఎందుకనేది అధినేత ఆలోచనగా తెలుస్తుంది.పోటీ విషయం లో అధిష్టానం డైలమాలో ఉన్నప్పటికీ ..కరీంనగర్ మాజీ మేయర్, రవీందర్ సింగ్ మాత్రం పోటీకి రెడీ అయిపో తున్నారు. కేసీఆర్ గ్రీన్ సిగ్నల్ ఇస్తే రంగంలోకి దిగాలని ఆసక్తిరేపుతోంది. మరికొందరు తటస్థులు , డాక్టర్లు, టీచర్లు కూడా బీఆర్ఎస్ టిక్కెట్ ప్రయత్నం చేస్తున్నారు.అయితే కేసీఆర్‌కు సన్నిహితుడిగా ఉండే రవీందర్‌సింగ్ పోటీకి సిద్ధం అవుతుండటం కరీంనగర్ రాజకీయాన్ని కాకపుట్టిస్తోంది. కేసీఆర్ నో అంటే..రవీందర్ సింగ్ ఏం చేస్తారన్నది కూడా చర్చనీయాంశంగా మారింది. ఇంతకు బీఆర్ఎస్ ఎమ్మెల్సీ బరిలో నిలుస్తుందా.? తప్పుకుంటుందా.? అనేది మాత్రం నోటిఫికేషన్ వస్తేనే క్లారిటీ వచ్చే అవకాశం ఉంది.

## రైతు బంధు పూర్తి రుణమాఫీ చేయాలని రాస్తారోకో..



**చేగుంట,అక్టోబర్20(సూర్యరేఖ)** మెదక్ జిల్లా చేగుంట మండల కేంద్రంలో రైతుబంధు పూర్తి రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ కార్యకర్తలు చేగుంట గాంధీ చౌరస్తా దగ్గర రాస్తారోకో నిర్వహించారు.సుమారు 30 నిమిషాల పాటు రైతుల కోసం ఆందోళన చేశారు.సీఎం డౌన్ డౌన్ అంటూ పలు నినాదాలు చేస్తూ రోడ్డుపై బెటాయించారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటిసి మూదం శ్రీనివాస్,చేగుంట మాజీ సర్పంచ్ మంచి కట్ల శ్రీనివాస్,చేగుంట పట్టణ అధ్యక్షుడు ఎర్ర యాదగిరి, బీఆర్ఎస్ నాయకులు వడ్డేపల్లి నర్సింలు, అంజిరెడ్డి,సొసైటీ వైస్ చైర్మన్ పట్నం తానీషా,సోమ సత్యనారాయణ,విశ్వేశ్వర్,సంతోష్,శ్రీకాంత్, అశోక్ రెడ్డి,వడియారం బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు స్వామి యాదవ్,వివిధ గ్రామాల బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## తల్లిదండ్రులు కోల్పోయిన ఆడబిడ్డలకు అండగా నిలిచిన కంఠరెడ్డి తిరుపతిరెడ్డి



**నిజాంపేట,అక్టోబర్20(సూర్యరేఖ)** మండల కేంద్రంలో గత కొద్ది రోజుల క్రితం మండల కేంద్రానికి చెందిన చెర్విరాల శ్రీనివాస్ అనారోగ్యంతో మరణించడం జరిగింది.అతని ఇద్దరు కూతుళ్లు అనాధగా మారడంతో తల్లిదండ్రులను కోల్పోయిన ఆడబిడ్డలకు ఆదివారం కంఠ రెడ్డి తిరుపతిరెడ్డి,అండగా నిలిచి అతని అనుచరుల ద్వారా 10వేల రూపాయల ఆర్థిక సాయాన్ని అందించారు.వారి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పప్పుల కిష్టారెడ్డి,చల్మేటి నాగరాజు,మా వురం రాజు,నాయిని లక్ష్మణ్,సిద్ధరామిరెడ్డి,అబ్దుల్ అజీజ్, యాదగౌడ్, తిరుపతి గౌడ్,వినయ్ గౌడ్, గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సరస్వతి యజ్ఞం..



**చేగుంట,అక్టోబర్20(సూర్యరేఖ)** మెదక్ జిల్లా చేగుంట మండలంలోని అనంతసాగర్ గ్రామంలో రమేష్ తన రైస్ మిల్లులో సరస్వతి యజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్,మాజీ పిఎసిఎస్ చైర్మన్ తాడెం వెంగళరావు,సంద్రుగు శ్రీకాంత్,అయిత పరంజ్యోతి,నగేష్ గుప్తా,.అంజా గౌడ్,జగన్ గౌడ్, శ్రీనునాయక్, సంజీవ్,తదితరులు పాల్గొన్నారు.

## తపస్ మెదక్ జిల్లా మహిళా ఉపాధ్యక్షులుగా హేమలత,సుకన్య





**చేగుంట,అక్టోబర్20(సూర్యరేఖ)** తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం(తపస్)మెదక్ జిల్లా మహిళా ఉపాధ్యక్షులుగా డి.హేమలత జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాయ్స్ రామాయంపేట,,పేర్ల సుకన్య,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రాంపూర్,నిజాంపెట్ మండలం నుండి ఎన్నికైనట్లు మెదక్ జిల్లా తపస్ మహిళా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు స్వరూప రాణి,సుజాత తెలిపారు.ఈ సందర్భంగా ఎన్నికైన వారు మాట్లాడుతూ...తపస్ సంఘం అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు.

## పటాన్ చెరువులో పట్టాలెక్కేది ఎలా

**హైదరాబాద్ :** గూడెం మహిపాల్ రెడ్డి పార్టీని వీడటంతో బీఆర్ఎస్ క్యాడర్ అంతా ఆయనతో పాటు హస్తం గూటికి చేరిపోతారనుకున్నారంతా. గూడెం కూడా అదే భావించారు. కానీ అలా జరగలేదు. బొల్లారం, తెల్లాపూర్, అమీన్ పూర్ మూడు మున్సిపాలిటీల్లో బీఆర్ఎస్ పాలకపక్షమే ఉంది. ఇందులో అమీన్ పూర్ మున్సిపల్ ఛైర్మన్ పాండురంగారెడ్డి ను వీడి గూడెం మహిపాల్ రెడ్డితో పాటు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు.ఇక బొల్లారం మున్సిపల్ ఛైర్మన్ కొలను రోజా, తెల్లాపూర్ మున్సిపల్ ఛైర్మన్ లలితా సోమిరెడ్డి బీఆర్ఎస్ లోనే ఉన్నారు. ఇక ఉఊఓఅ పటాన్ చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, భారతీ నగర్ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి కూడా గూడెంతో వెళ్ళబోమంటూ బీఆర్ఎస్ లోనే కొనసాగుతున్నారు.

Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI Title -Code :TELTEL 12276 Cell No.9397303326,